Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 157 | హైదరాబాద్ | శనివారం | 17 -02 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




# కులగణనకు సభ ఆమోదం

- సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేకు తీర్మానం ప్రవేశపెట్టిన పొన్నం
- తీర్మానంపై చర్చించిన అధికార, ప్రతిపక్ష పార్టీలు
- తీర్మానంపై చర్చ అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటన





**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కులగణన తీర్మానానికి తెలంగాణ శాసన సభ ఆమోదం తెలిపింది. తెలంగాణలో సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేకు మంత్రి పొన్నం ప్రభాకర్ శాసన సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై సభలో సుదీర్ఘ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ తీర్మానంపై చర్చించాయి. ఈ తీర్మానానికి చట్టబద్ధత ఉంటేనే ఫలప్రదమవుతుందని బీఆర్ఎస్ ప్రభుత్వానికి సూచన చేసింది. కులగణన కోసం బిల్లు తీసుకువస్తే తమ పార్టీ మద్దతిస్తుందని బీఆర్ఎస్ స్పష్టం చేసింది.విపక్షాల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కులగణనకు బీఆర్ఎస్ చెప్పినట్లుగా కావాల్సింది బిల్లు మాత్రమే కాదని... చిత్తశుద్ధి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తీర్మానంపై చర్చ అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

## ఓబీసీలకు మంత్రిత్వశాఖ కావాలని కోరింది మేమే : కేటీఆర్



కులగణనపై అసెంబ్లీలో ప్రభుత్వం పెట్టిన బిల్లును స్వాగతిస్తూ, మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) అన్నారు. 2004లో కేంద్ర మంత్రి హోదాలో తమపార్టీ అధినేత కేసీఆర్ ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అప్పటి ప్రధాని మన్మోహన్సింగ్ను కోరారని గుర్తుచేశారు. దీనిపై రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామన్నారు. అయితే బీహార్ తరహాలో న్యాయసమస్యలు తలెత్తకుండా, బిల్లు రూపొందించి, చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనికోసం జ్యుడీషియరీ కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

: బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

- ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు టచ్‌లో ఉన్నారన్న బండి సంజయ్
- ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని వ్యాఖ్య
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఎన్డీయేలో చేర్చుకోలేదన్న బండి సంజయ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** పలువురు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎనిమిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీకి చెందిన ఐదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని తేల్చి చెప్పారు.ఆ పార్టీతో తమకు ఎలాంటి పొత్తు లేదని... కానీ కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. అవినీతి పార్టీలతో ప్రధాని మోదీ ఎలాంటి పరిస్థితుల్లోనూ పొత్తు పెట్టుకోరన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఎన్డీయేలో చేర్చుకోలేదని... ఇక ఇప్పుడు చేర్చుకుంటామా? అని ప్రశ్నించారు. ఆ పార్టీ సిట్టింగ్ ఎంపీలు పక్కదారులు చూసుకుంటున్నారన్నారు. పొత్తులు అనేది కేవలం కేసీఆర్ సృష్టి అన్నారు.గొర్రెలు, కాళేశ్వరం అవినీతి గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని... కానీ కేసులు ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ముందు బీజేపీ నేతలు వెళ్లి చూశారు... సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి ఫిర్యాదు చేశామన్నారు. రిపోర్ట్ కూడా ఇచ్చినట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకూ పనికిరాదని సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ఇచ్చిందన్నారు.

## భారత్ బంద్ సంపూర్ణం!

- దేశవ్యాప్తంగా రైతుల ఆందోళనలు
- జాతీయ రహదారుల దిగ్బంధం
- పలు చోట్ల రైలు రోకోలు, నిరసనలు
- 21 డిమాండ్లతో రైతుల ఉద్యమం
- రైతు సంఘాలతో కేంద్రం చర్చలు
- కొలిక్కి రాని మూడో విడత భేటీ
- ఇంకాస్త సమయం కావాలన్న మంత్రులు
- మరోసారి సమావేశానికి పిలుపు
- చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం

2లో



## ఢిల్లీకి కాంగ్రెస్ సూట్‌కేసులు

- రాహుల్ గాంధీ కోసం కాంట్రాక్టర్లు, బిల్డర్లను బెదిరిస్తున్నారు
- తెలంగాణ ఎన్నికలకు కర్ణాటక నుంచి సూట్‌కేసులొచ్చాయ్
- ఇప్పుడు తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళ్తున్నాయి
- ఆరు గ్యారంటీల అమలు ఏమైంది?
- బీఆర్ఎస్, కేసీఆర్ అక్రమాలపై రాష్ట్ర సర్కార్ చర్యలేవీ?
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సూటిప్రశ్నలు

2లో



## సలహాలు, సూచనలు తీసుకోవడానికి కాంగ్రెస్‌కు ఎలాంటి భేషజాలు లేవు: సిఎం రేవంత్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** గత ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేను ఇప్పటి వరకు బయటపెట్టలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కుల గణన తీర్మానంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కులగణనపై తీర్మానం కాదు చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులగణన చేస్తే బీసీ కులాలే నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం చేయాలని సూచించారు. ఇది కేంద్రం పరిధిలోనిదని రాష్ట్రం ఎలా చట్టం చేస్తుంది? అని ప్రశ్నించారు. అలాగే రిజర్వేషన్లు 50 శాతం మించితే ఏం చేస్తారో చెప్పాలన్నారు.గంగుల కమలాకర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కులగణనపై సలహాలు, సూచనలు ఇవ్వకుండా అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదన్నారు. చర్చను పక్కదారి పట్టించవద్దని సూచించారు. బడుగు, బలహీన వర్గాల కోసం కట్టుబడి కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. మైనార్టీల స్థితిగతులపై అధ్యయనం చేసి రిజర్వేషన్ ఇచ్చినట్లు చెప్పారు. తమ అనుభవాలను క్రోడీకరించి తీర్మానం పెట్టామని తెలిపారు. అన్ని వర్గాలకు అన్ని రకాలుగా అండగా ఉండాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆ ఆలోచనకు అనుగుణంగా తీర్మానం ఉందన్నారు. శాస్త్రీయంగా ప్రణాళిక రూపొందించే క్రమంలో సర్వే ఉంటుందన్నారు. సలహాలు, సూచనలు తీసుకోవడానికి తమకు ఎలాంటి భేషజాలు లేవన్నా రు. అసలు బిఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేను సభకు ఎప్పుడైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. పదేళ్లయినా ఆ నివేదికను రహస్యంగానే ఉంచారని ఆరోపించారు. నివేదికను ఒక కుటుంబం వద్ద పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలకు ఇంటింటి సర్వే చేస్తామ న్నారు. భేషజాలకు పోకుండా సూచనలు ఇవ్వాలని కోరారు. తీర్మానానికి చట్టబద్ధత లేదని చెప్పడం కాదని అనుమానం ఉంటే సూచనలు ఇవ్వాలన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు..

## ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.లక్ష....



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి 70వ పడిలోకి అడుగుపెట్టనున్నారు. ఈనెల 17న ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టినరోజు సెలబ్రేషన్స్ చేయనున్నట్లు మాజీ మంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పారు.1000 మంది ఆటో డ్రైవర్లకు రూ.లక్ష చొప్పున మొత్తం రూ.10 కోట్ల రూపాయల విలువైన ప్రమాద, ఆరోగ్య బీమా పత్రాలు, వికలాంగులకు వీల్‌ఛైర్స్ పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం గురించి 'తానే ఒక చరిత్ర పేరుతో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొనున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లోనూ కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని తలసాని పిలుపునిచ్చారు.

# భారత్ బంద్ సంపూర్ణం!

- దేశవ్యాప్తంగా రైతుల ఆందోళనలు
- జాతీయ రహదారుల దిగ్బంధం
- పలు చోట్ల రైలు రోకోలు, నిరసనలు
- 21 డిమాండ్లతో రైతుల ఉద్యమం
- రైతు సంఘాలతో కేంద్రం చర్చలు
- కొలిక్కి రాని మూడో విడత భేటీ
- ఇంకాస్త సమయం కావాలన్న మంత్రులు
- మరోసారి సమావేశానికి పిలుపు
- చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం
- ప్రజలు సహకరించాలని సంఘాల పిలుపు



**తెలంగాణ వీణ/ఢిల్లీ**

చలో ఢిల్లీకి మద్దతుగా.. రైతులపై కేంద్ర వైఖరిని నిరసిస్తూ శుక్రవారం చేపట్టిన భారత్ బంద్ సక్సెస్ అయ్యింది. సంయుక్త కిషాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఉదయం నుంచి బంద్ చేపట్టారు. దేశవ్యాప్తంగా భారత్ బంద్‌లో రైతులు, కార్మికులు, మహిళలు, పలు వర్గాల వారు పాల్గొన్నారు. 21 డిమాండ్లతో సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ధరల పెరుగుదల నియంత్రణ, నిత్యావసరాలపై జీఎస్టీ తొలగింపు, పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు, ఆహార భద్రత, అందరికి ఇళ్లు, ఉచిత విద్య, కనీస వేతనం, ఉపాధి కల్పన, రైతుల పంటలకు మద్దతు ధరకు చట్టబద్దత, రుణ మాఫీ, రైతు సమస్యల పరిష్కారం, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, రైల్వే రాయితీల పునరుద్ధరణ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేత సహా కీలక డిమాండ్లతో రైతులు, కార్మికులు, పలు వర్గాల వారు దేశవ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. బంద్ సందర్భంగా అత్యవసర సేవలు, బోర్డు పరీక్షలు, విద్యా సంస్థలు, బ్యాంకులకు వినహాయింపు ఇచ్చారు.

## చర్చలు విఫలం.. చలో ఢిల్లీ యథాతథం

రైతు సంఘాలు, కేంద్రం మధ్య గురువారం రాత్రి సుదీర్ఘంగా సాగిన మూడో దఫా చర్చలు విఫలం అయ్యాయి. కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, అర్జున్ ముండా, సహాయ మంత్రి నిత్యానంద రాయ్.. 14మంది రైతు సంఘాల నేతలతో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ మూడో విడత చర్చల్లో పాల్గొన్నారు. వీరి మధ్య దాదాపు ఐదు గంటలపాటు చర్చలు జరిగాయి. రైతులపై కేంద్ర ప్రభుత్వం బల ప్రయోగం సరికాదని రైతు సంఘాల నాయకుల దృష్టికి తీసుకెళ్లాయి. టియర్ గ్యాస్ సెల్స్, బుల్లెట్లను కేంద్ర మంత్రులకు రైతు నాయకులు చూపించారు. ఇంటర్నెట్ సర్వీసులు, ఫేస్ బుక్, ట్విట్టర్ అకౌంట్స్ పునరుద్ధరించాలని రైతులు కోరగా.. పంజాబ్ ప్రభుత్వం అందుకు అంగీకరించింది.

## కుదరని ఏకాభిప్రాయం..

పంటలకు మద్దతు ధరకు చట్టబద్దత సహా పలు డిమాండ్లపై ఈ భేటీలో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు. ఆదివారం రైతు సంఘాలతో నాలుగోసారి కేంద్రం చర్చలు జరపనుంది. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విరమించేది లేదని రైతు సంఘాలు స్పష్టం చేశాయి.

# ఎన్నారై పెళ్లిలపై సమగ్ర చట్టం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** ఎన్నారైలు, భారతీయ పౌరుల మధ్య మోసపూరిత వివాహాల ఉదంతాలపై లా కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. విదేశాలలోని భారతీయ సంతతివారు (ఎన్నారై), ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా(ఒసిఐ)లు ఇక్కడి పౌరులను మనువాడే క్రమంలో తలెత్తే పలు సమస్యలు, చట్టపరంగా తీసుకోవల్సిన జాగ్రత్తలపై న్యాయ మంత్రిత్వశాఖకు లా కమిషన్ తమ నివేదిక అందించింది. ఇటువంటి వివాహాలను భారత్‌లో అనివార్యంగా నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. ఈ ప్యానల్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ రితురాజ్ అవస్థీ విలేకరులతో మాట్లాడారు. అక్రమాలకు దారితీస్తున్న ఈ పరిణయాలతో తలెత్తే సమస్యలను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత చట్టం పూర్తిస్థాయిలో సమగ్రరీతిలో ఉండాలి. దీనితో ఇటువంటి వివాహాలతో తలెత్తే సమస్యలకు సరైన పరిష్కారం ఏర్పడాల్సి ఉందన్నారు.ఎన్నారైలు ఇక్కడి మహిళలను పెళ్లిచేసుకోవడం, ఈ దశలో పలు ఉదంతాలలో మహిళలు దారుణ పరిస్థితులకు గురి కావడం జరుగుతోందని , ఇటువంటి విషయాలు తమ దృష్టికి వచ్చాయని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు నివేదిక ముందస్తు ప్రస్తావనలో తెలిపారు. విడాకుల చట్టంలోని అంశాలను అన్వయింపచేయాల్సి ఉందన్నారు. ఇక్కడి వారిని పెళ్లి చేసుకుని మోసగించే ఎన్నారైలపై చట్టపరంగా చర్యలు తీసుకునే అధికారం సంక్రమించేలా చట్టంలో నిబంధనలు ఉండాలి. బాధితులకు భరణం, విడాకులు , పిల్లల పోషణ, మోసానికి పాల్పడి విదేశాలకు వెళ్లిపోయినవారికి సమన్ల జారీ, వారంట్లు పంపించడం , చట్టపరమైన కేసులను దాఖలు చేయడం వంటివి చేపట్టేందుకు తగు నిబంధనలు ఉండాలని న్యాయమంత్రికి తెలిపారు. ఇటువంటి వివాహాల దశలో భార్యాభర్తలిద్దరి పాస్‌పోర్టులపై వివాహ ధృవీకరణ పత్రం వివరాలు నెంబరును పొందుపర్చాల్సి ఉంటుంది. దీనికి అనువుగా పాస్‌పోర్టు చట్టం , 1967లో అవసరం అయిన సవరణలు తీసుకురావాలని అభ్యర్థించారు.

# కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలు మానుకొని వారి డిమాండ్లను వెంటనే పరిష్కారం

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్

**తెలంగాణ వీణ/వలిగొండ మండలం:**

కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త గ్రామీణ బంధు సమ్మెకు సిపిఎం, సిపిఐ పార్టీలు సంపూర్ణమైన మద్దతు ప్రకటించాయి ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మె లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికులకు యూనియన్ పెట్టుకోకుండా హక్కులు అవకాశాలు లేకుండా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని అన్నారు వెంటనే కార్మిక చట్టాలు ఉల్లంఘనను మానుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా దేశంలో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు



చేయాలని ఆహార పంటలకు కనీస మద్దతు ధరను వెంటనే నిర్ణయించాలని డిమాండ్ చేశారు ఒకవైపు ఎమ్మెస్ స్వామినాథన్ కు భారతరత్న అవార్డు ఇస్తూనే ఆయన చేసిన సిఫారసులను అమలు చేయకుండా మరోరకంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని 2021 లో విడుదల చేసిన 5 జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలుపరచాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో 25 లక్షల మంది గా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర నాయకులు పైళ్ల గణపతి రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం లు అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మద్దతు తెలిపి మాట్లాడగా ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సుక్క రామచంద్రం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు, బొడిగే సుదర్శన్, సిపిఎం,సిపిఐ జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,ఎల్లంకి మహేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్,చీర్క శ్రీశైలం రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సింగారపు వెంకటేశం,మాజీ మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి,టౌన్ అధ్యక్షుడు మల్గ కుమార్, కార్యదర్శి పోలేపాక శంకర్,మండల నాయకులు అరూరు నరసింహ,మాసంపల్లి శ్రీనివాస్, చేగురి నాగేష్,బోయ యాదయ్య,చలి చీమల కృష్ణ, సిపిఎం,సిపిఐ నాయకులు బొడిగే సుదర్శన్, పలుసం స్వామి, సుద్దాల సాయికుమార్, కొమ్ము స్వామి పలుసం లింగం, ఎర్ర నరసింహ,రెపక ముత్యాలు,బంధారపు దనుంజయ్య, తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి పార్లమెంటు లో బీజేపీ గెలుపే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి



**తెలంగాణ వీణ/యాదాద్రి భువనగిరి జిల్లా:** బారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నాగెల్లీ సుధాకర్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో ఈనెల 20 వ తారీకు నాడు భువనగిరి లో ప్రారంభమయ్యే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలుపే లక్ష్యంగా కేంద్ర మంత్రి వర్యులు ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ %+%. కిషన్ రెడ్డి విజయ సంకల్ప యాత్ర పేరుతో ఈనెల 20 వ తేదీ నుండి ,భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి నుండి ప్రారంభమయ్యే ఈ యాత్రను అన్ని నియోజక వర్గాలను కలుపుకుంటూ యాత్ర ప్రారంభమవుతుంది కావున ఈ యాత్రలో మండలం నుండి నాయకులు ,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశం ను ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ వారు అన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా బూత్ లను పటిష్టం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్,వెలిమినేటి వెంకటేశం,జిల్లా నాయకులు బందారపు రాములు,భచ్చు శ్రీనివాస్,పాక పుల్లయ్య,దయ్యాల వెంకటేశం, అవుల శ్రీనివాస్,ఏర్రబోలు జంగయ్య,మందుల నాగరాజు తదతరులు పాల్గోన్నారు.

# ఢిల్లీకి కాంగ్రెస్ సూట్ కేసులు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్‌పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడం పక్కన పెట్టి ఢిల్లీకి సూట్‌కేసులు మోస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌కాంట్రాక్టర్లు, బిల్డర్లు, కంపెనీలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కర్ణాటక నుంచి సూట్‌కేసులు వస్తే.. ఇప్పుడు తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళ్తున్నాయని విమర్శించారు.

శుక్రవారం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు వెల్లాల రామ్మోహన్ తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. వారికి కిషన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని ఆరోపించారు. "కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం.. చెయ్యి గుర్తుకు ఓటేస్తే.. అదే చెయ్యిని ప్రజల తలపై పెట్టి మోసం చేస్తుందని"ఇప్పుడు మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. "దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన పీవీ నర్సింహారావును మోదీ ప్రభుత్వం గౌరవించింది. పీవీ చనిపోతే.. ఆయన పార్థివ దేహాన్ని ఏఐసీసీ ఆఫీసులోకి రానివ్వకుండా హైదరాబాద్‌కు పంపిన చరిత్ర కాంగ్రెస్‌ది అని అన్నారు.విజిలెన్స్‌తో అయ్యేది లేదు.. పోయేది లేదుకాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేని కిషన్‌రెడ్డి విమర్శించారు. 'ఈ రెండూ అవినీతి, కుటుంబ పార్టీలే. ఇవి మజ్లిస్‌పంచన చేరి బుజ్జగింపు రాజకీయాలు చేస్తాయి. కాంగ్రెస్ కూడా అవినీతి పార్టీనే కాబట్టి బీఆర్ఎస్, కేసీఆర్‌పై దర్యాప్తు చేసేందుకు కాంగ్రెస్‌ప్రభుత్వానికి ధైర్యం లేదు. సీబీఐతో విచారణ జరిపించాలని మేము డిమాండ్ చేస్తే.. విజిలెన్స్ పేరుతో కాలయాపన చేస్తోంది. విజిలెన్స్‌తో అయ్యేది లేదు.. పోయేది లేదు. గత బీఆర్ఎస్‌ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వకుండా వారు జీహెచ్‌ఎంసీ ముందు ధర్నా చేసే దుర్మార్గ స్థితికి తీసుకువస్తే.. కాంగ్రెస్‌ప్రభుత్వం దాన్ని మరింత దిగజార్చనుంది. హైదరాబాద్‌నుంచి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో ఆదాయం వస్తున్నా.. జీహెచ్‌ఎంసీకి నిధులు ఇవ్వడం లేదు"అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

గత తొమ్మిదిన్నరేళ్లలో మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. 'రూ.400 కోట్లతో చర్లపల్లి, రూ.720 కోట్లతో సికింద్రాబాద్, రూ.450 కోట్లతో కాచిగూడ, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్లను మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. భద్రాద్రి అభివృద్ధికి రూ.50 కోట్లు కేంద్రం ఇచ్చిందని, వరంగల్‌రామప్ప దేవాలయానికి మోదీ కృషితో యునెస్కో గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో రూ.లక్షా 20 వేల కోట్ల విలువైన రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. హైదరాబాద్ చుట్టూ రూ.26 వేల కోట్ల ట్రిపుల్‌ఆర్‌రోడ్డును మోదీ మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌హయాంలో ఎంపీలు, మంత్రులు అవినీతి ఆరోపణలతో, కుంభకోణాలతో జైలుకు వెళ్లారని, తొమ్మిదిన్నర ఏళ్ల మోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదని గుర్తు చేశారు. వచ్చే 25 ఏళ్లలో ప్రపంచ దేశాలకు విశ్వగురువుగా భారత్‌ను నిలబెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారనీ అందులో భాగస్వామ్యమయ్యేందుకు మనం సిద్ధమవ్వాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు

# ప్రముఖ విద్యా పోర్టల్ ఎడెక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**- ఆంధ్రప్రదేశ్ చదువుల చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది - రైట్ టు ఎడ్యుకేషన్ అన్నది పాత నినాదం నాణ్యమైన విద్య అన్నది హక్కు ఇది కొత్త నినాదం: సీఎం జగన్**





**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** నాణ్యమైన విద్యను అదించడంలో మనం వెనకబడితే మిగతా వాళ్లు మనల్నిదాటి ముందుకు వెళ్లిపోతారని మన పిల్లలు ప్రపంచస్థాయితో పోటీపడాలని అప్పుడే భవిష్యత్తు మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఉన్నత విద్యారంగంలో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. ప్రముఖ విద్యా పోర్టల్ ఎడెక్స్‌తో శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏపీ విద్యాశాఖ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఎంవోయూకి సీఎం జగన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈదేశంలో ఉన్నవారితోకాదు మన పోటీ. ప్రపంచంతో మనం పోటీపడుతున్నాం. మన పిల్లలు మెరుగైన ఉద్యోగాలు సాధించాలి.మంచి మంచి జీతాలు సంపాదించాలి. నాణ్యమైన విద్యద్వారానే ఇది సాధ్యం అని జగన్ పేర్కొన్నారు.విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉండాలి. అప్పుడు మన పిల్లలకు మెరుగైన అవకాశాలు వస్తాయి. ఇప్పుడు మనం చేస్తున్నది ఒక ప్రారంభం మాత్రమే. ఫలాలు అందడానికి కొంత సమయం పట్టొచ్చు. కాని ఎక్కడో ఒకచోట ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఉన్నతవిద్యలో మనం వేస్తున్న అడుగులు ఫలాలు ఇవ్వాలంటే బహుశా నాలుగైదేళ్లు పట్టొచ్చు. కాని మనం వేసిన ప్రతి అడుగు కూడా ప్రాథమిక విద్య స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ కూడా సమూలంగా మార్చుకుంటూ వస్తున్నాం అని సీఎం తెలిపారు.అదే విదంగా మానవవనరుల మీద పెట్టుబడి అన్నది ఒక ప్రధాన అంశంగా మన ప్రభుత్వం భావిస్తోంది. అందుకనే ప్రతి అడుగులోనూ కూడా చిత్తశుద్ధి, అంకిత భావం చూపిస్తున్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను ప్రవేశపెట్టాం. గ్లోబల్ సిటిజన్ కావాలంటే మన మాట్లాడే భాషలో మార్పులు రావాలి. ప్రపంచస్థాయితో పోటీపడాలి. అలా చేయకపోతే మన భవిష్యత్తు మారదు. అందుకనే ఇంగ్లిషు మీడియం నుంచి నాడు-నేడు, అమ్మ ఒడి, గోరుముద్దతో మన ప్రయాణం ప్రారంభమైంది" అని సీఎం జగన్ తెలిపారు.అక్కడితో మనం ఆగిపోలేదు. వచ్చే పదేళ్లలో టెన్త్ విద్యార్థులకు ఐబీ విద్యాబోధన అందించే దిశగా అడుగులు వేస్తున్నాం. ఐబీ వాళ్లతో ఎంఓయూ చేసుకున్నాం. వచ్చే విద్యాసంవత్సరం టీచర్లకు సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిపెట్టాం. ఆరోతరగతి నుంచి ప్రతి తరగతి గదినీ డిజిటలైజేషన్ చేస్తున్నాం. ట్యాబ్స్ ఇచ్చి పిల్లలకు చదువులు సులభంగా అర్థమయ్యేలా చేస్తున్నాం. బైజూస్ కంటెంట్‌తో అనుసంధానం చేశాం. ఈ ప్రయాణమో ఇక్కడితో ఆగిపోకూడదు అని సీఎం జగన్ అన్నారు.అత్యున్నత విద్యలో కూడా ఇలాంటి అడుగులు వేయాల్సిన అవసరాన్ని భావించి దానిపై కూడా దృష్టిపెట్టాం. ఈ ఐదేళ్లలో కూడా హయ్యర్ ఎడ్యుకేషన్‌పై పెట్టిన ధ్యాస ఇక ముందు ఎవ్వరూకూడా పెట్టలేదు పేదరికం పిల్లల చదువులకు అడ్డురాకూదు. దీనికోసం పూర్తి ఫీజు రియింబర్స్ మెంట్ ఇచ్చాం ప్రతి ఏటా జూన్-జులై, అలాగే విద్యాసంవత్సరం చివర్లో కూడా వసతి దీవెన అందిస్తున్నాం.ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్యప్రణాళిక తీసుకు వచ్చాండిగ్రీలో కూడా బైలింగువల్ టెక్ట్స్ బుక్స్ తీసుకు వచ్చాం.డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కూడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు. 400కు పైగా ద్విభాషా పాడ్ క్యాస్ట్‌ల తీసుకు వచ్చాం. రాష్ట్రంలోని 18 యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3,295 పోస్టుల భర్తీచేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి, నియామక ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. 2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే %చీూూాజ% గుర్తింపు పొందగా, రాష్ట్రంలో %చీూూాజ% గుర్తింపు పొందిన విద్యా సంస్థలు 437 ఉన్నాయి.ఎడెక్స్‌తో ఈరోజు చేసుకుంటున్న ఒప్పందం మరో అడుగు దాదాపు 2వేలకు పైగా కోర్సులు మన పాఠ్యప్రణాళికలో వర్టికల్స్‌కింద మన పిల్లలకు అందుబాటులోకి వస్తున్నాయి. ఐంఐటీ, ఎల్ఎస్ఈ, హార్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సులు కూడా దీనిద్వారా నేర్చుకోవచ్చు. క్రెడిట్స్ మన పాఠ్యప్రణాళికలో భాగం అవుతాయి. మన దగ్గర అందుబాటులో లేని కోర్సులు కూడా నేర్చుకునే అవకాశం ఉంటుంది.అత్యుత్తమ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్లు ఉండడంవల్ల ఉద్యోగం సాధనమరింత సులభతరం అవుతుంది. మన పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి విద్య మాత్రమే నాణ్యమైన విద్య వారికి అదించగలిగితే వాళ్లు పేదరికం నుంచి బయటపడతారు.మంచి కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయి టాప్ -50 ర్యాంకింగ్స్‌లో ఉన్న 320 కాలేజీల్లో సీటు వస్తే రూ.1.2 కోట్ల వరకూ కూడా ప్రభుత్వమే చెల్లిస్తోంది.

## ఏఎన్ఎమ్స్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ భారతి వెల్లడి



**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** ట్రైనింగ్ ఆరోగ్య కార్యకర్తలు సేవా దృక్పథం కలిగి, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో శ్రద్ధగా పాల్గొని భవిష్యత్తులో మంచి ఏఎన్ఎమ్స్‌గా పేరు తెచ్చుకోవాలని వట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భారతి, అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవింద రావు సూచించారు స్థానిక పెదపాడు మండలం వట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెడ్ క్రాస్ సంస్థ నుండి ట్రైనింగ్ ఆరోగ్య కార్యకర్తలు ఉద్దేశించి డాక్టర్ భారతి మాట్లాడుతూ ట్రైనింగ్ సమయంలోనే అన్ని వ్యాధులు గూర్చి అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా మనకి అత్యంత ప్రమాదకరమైన కీటకాలలో దోమ పట్ల, దోమలధార వచ్చే వ్యాధులు పట్ల, దోమల నిర్మూలన, పర్సనల్ పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని చూసించారు అనంతరం అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవింద రావు విద్యార్థులు కు అవగాహన కల్పిస్తూ నర్సింగ్ గుత్తి చాలా పవిత్రమైనదని బాధ్యత కూడుకున్నదని నర్సింగ్ విద్యార్థులకు అనేక జాతీయ కార్యక్రమాలు గూర్చి అంటువ్యాధులు గూర్చి ముఖ్యంగా ప్రమాదకర కీటకము దోమ లు ద్వారా వచ్చే మలేరియా డెంగు చికెన్ గునిగా, బోదకాలు, మెదడువాపు,వ్యాధులు పై జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం పై,నులిపురుగు నివారణపై, పరిసరాల పరిశుభ్రత

## ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని వినతి..

**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ సర్వే నెం. 24 ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డును తొలగించి కబ్జాకు యత్రించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రఅంబెద్కర్ యువజన సంఘం నాయకులు ఉప్పల్ తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ అధ్వర్యంలో సంఘం ప్రతినిధులు శుక్రవారం ఉప్పల్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సర్వే నెం. 24లోని ప్రభుత్వ స్థలంలో గత ఐదు సంవత్సరాల ముందు నుండి ఆ యొక్క ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నటువంటి తుడు, సుగుణమ్మ భర్త తుడుం నర్సింగరావు లపై ఆర్డిఓ కు పలుమార్లు అంబేద్కర్ యువజన సంఘము తరపున ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్థల సూచిక బోర్డును ఈ నెల 12న తుడుం నర్సింగరావు అనే వ్యక్తి తొలగించారన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు.

## ఘనంగా దళితుల ఆత్మీయ సమ్మేళనం




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పట్టణంలో శుక్రవారం పరకాల స్వర్ణ గార్డెన్ లో బొచ్చు దిలీప్ ఆధ్వర్యంలో దళితుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటో కు పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలో బండి మొగిలి అడ్వకేట్ చిరుతల విముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా"జిలకర శ్రీనివాస్ మరియు అంబేద్కరిస్ట్ వాగ్దేయ కళాకారుడు మచ్చ దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు ఈ సమావేశంలో బండి మొగిలి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ద్వారా వారికి వచ్చే అన్ని హక్కులను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని చెప్పారు కేంద్ర ప్రభుత్వం దళిత ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీస్తూ మతతత్వ రాజకీయాలను పెంచి పోషిస్తుందని అన్నారు గత ప్రభుత్వాలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను స్థాపించి దళితులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తుందని అన్నారు అలాగే శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఎన్నో రాజకీయ పార్టీలు మారుతూనే ఉన్నాయి కొత్తగా వస్తూనే ఉన్నాయి కానీ దళితుల కాలనీలు అలాగనే ఉండిపోతున్నాయి ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా వాకిట్లో మురికి కాలువలు గుంతలు స్లంబ్ ఏరియాలో బ్రతుకుతున్న దళితులు అంబేద్కర్ మనకు ఇచ్చిన స్వేచ్ఛను మనం వినియోగించుకోలేకనే వినకబడిపోతున్నాం, ప్రతి ప్రతి గ్రామంలో ప్రతి ఊరిలో ఏదో ఒక సమస్యతో నిండి ఉంటుంది ఏ రాజకీయ నాయకులు దళితుల కాలానికి దగ్గరకు వచ్చి మన సమస్యలను పరిష్కరించే నాధుడు లేడు ఎందుకంటే మనం వెనుకబడిన జాతి కాబట్టి దేశంలో రాష్ట్రంలో ఉత్తర ప్రదేశ్ పంజాబ్లో దళితులపై విచ్చలవిడిగా దాడులు చేస్తుంటే స్వరాష్ట్రమైన తెలంగాణలో దళితుల ఏకమై మన రాజ్యాధికారాన్ని మనమే దక్కించుకోవాలని పిలుపునిచ్చారు భాగ్య కళాకారుడు మచ్చ దేవేందర్ మాట్లాడుతూ దళితులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వారిని అన్ని రంగాల్లో చైతన్యం చేసేందుకు కృషి చేయడం మన అందరి బాధ్యత మాదిగల ఐక్యత కోసం ఏర్పాటుచేసిన అనేక ఐక్యత పోరాటాలు ఉన్నాయి కానీ ఎవరి స్వార్థం కొరకు వారే పోరాటాలు చేస్తున్నారు దళితులు సాహిత్యంలోనే కాకుండా యావత్ సాహిత్యంలోనే దళితులు తమ దళిత సాహిత్య అస్తిత్వాన్ని నిలుపుకోవాలని భావించి ముందుకు రావాలన్నారు ఒకవైపు దళిత ఉద్యమాలు చేస్తూనే మన హక్కు కావలసిన హక్కులను మరియు సాహిత్యాన్ని వివిధ కరపత్రాల ద్వారా పాటలు వీధి నాటకాల రూపంలో అప్పటికప్పుడు మౌలిక లిఖిత సాహిత్య పద్ధతుల్లోనూ అందిస్తూనే కవులను కళాకారులను సంఘటిత పరిచే మార్గం ద్వారానే నడుస్తున్నారు కానీ రాష్ట్రంలో దేశంలో ఇలాంటి వారిని ప్రోత్సహించడం రాజకీయ నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నాం రానున్న రోజుల్లో మన రాష్ట్రాన్ని మన దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఐక్యలతో నిలబడాలని కోరారు.బొచ్చు రాజు సేర్వో తదితరులు పాల్గొన్నారు.

## 3 సంవత్సరాల క్రితం ముంబైలో అదృశ్యమైన మానసిక స్థితి లేని మహిళా ...

**- తల్లితండ్రులకు అప్పగించిన వరంగల్ ఇంతజార్ గంజ్ ఇన్స్పెక్టర్....**




**తెలంగాణ వీణ/వరంగల్ :** విజయవాడ రైల్వే స్టేషన్లో రెండున్నర సంవత్సరాల క్రితం ఒంటరిగా తిరుగుతున్నా,నందిని అనే పేరు గల మానసిక స్థితి సరిగా లేని ఒక అమ్మాయికని మిషనీస్ ఆఫ్ చారిటీ మదర్ థెరిస్సా ఆశ్రమానికి చెందిన సిస్టర్స్ గుర్తించి తమ ఆశ్రమం లో ఆశ్రయం కలిపించారు. అక్కడ నుండి వరంగల్ పట్టణం కాశీబుగ్గ లోని వాళ్ళ ఆశ్రమానికి ఏడాదిన్నర క్రితం తీసుకువచ్చి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సైకియాట్రిక్ ట్రీట్మెంట్ అందించగా. అమ్మాయి ఒక్క మానసిక స్థితి మెరుగు పడటం తో తన తల్లి దగ్గరికి వెళ్లిపోతానని సిస్టర్స్ కి కొరగా . వరంగల్ పట్టణ ఇంత జార్ గంజ్ పోలీస్ స్టేషన్కు తీసుకరాగా ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ నందిని మానసిక స్థితి గురించి తెలుసుకొని చాకచక్యంగా తన తో మాట్లాడి కొద్దిపాటి వివరాలు సేకరించారు. నందిని మహారాష్ట్ర లోని నందుర్బార్ జిల్లా కి చెందినదిగా గుర్తించి మహారాష్ట్ర పోలీసులకు అమ్మాయి యొక్క ఫోటో తోపాటు తల్లి వివరాలు అందించారు. మహారాష్ట్ర పోలీసుల సహకారంతో అమ్మాయి తల్లి మీరాబాయి, తండ్రి నరేష్ గైక్వాడ్ ఇంతజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. తల్లితండ్రులు తెలిపిన వివరాల ప్రకారం నందిని మూడున్నర సంవత్సరాల కింద ముంబై లో తప్పి పోయింది అని తెలిపారు. వరంగల్ ఏసిపి బోనాల కిషన్ ఆదేశాల మేరకు సిడబ్ల్యుసి అధికారుల ద్వారా నందినిని తన తల్లితండ్రులు ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ అప్పగించారు. తప్పిపోయిన తన కూతురిని తిరిగి అప్పగించినందుకు నందిని తల్లితండ్రి ఆశ్రమానికి చెందిన సిస్టర్స్, ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ లడి ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేసారు.

## యాప్రాల్ నాగిరెడ్డి గొలుసుకట్ట చెరువు కబ్జాపై సీఏంకు వినతి




**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ యాప్రాల్ నాగిరెడ్డి గొలుసు కట్ట చెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించి చెరువుస్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ యాప్రాల్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇక్కడి చెరువు స్థలంలోని సర్వే నెంబరు 14, 32, 47లోని స్థలాన్ని ఆక్రమించి బీఆర్ఎస్ నాయకులు పంక్షన్ హాల్ నిర్మించాడనీ ఈ విషయమై కుల సంఘాలు సంఘటితమై ఐక్యకార్యచరణ సమతి గా ఏర్పడి గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. అయితే చెరువు స్థలంలో ఏలాంటి అనుమతులు లేకుండా పంక్షన్ హాల్ నిర్మించారనీ దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించలేదన్నారు. పైగా తమపై దాడిచేయించి,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు చేయించారన్నారు. చెరువు నాలా కబ్జాకు గురైందనీ కూల్చివేసిన గోడలను తిరిగినిర్మించారన్నారు. గత ఏడేళ్లుగా తప్పుడు కేసులతో కోర్టు చుట్టు తిరుగుతున్నామని ఇప్పటికైనా స్పందించి తగిన న్యాయం చేకూర్చాలని వినతి పత్రాన్ని అందజేశారు.

## ఉప్పల్ నూతన ఎమ్మార్వో మండల రెవెన్యూ ఆఫీసర్‌గా వాణిరెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మూడు చింతలపల్లి నుండి బదిలీ అయి ఉప్పల్ ఎం ఆర్ ఓ మండల రెవెన్యూ ఆఫీసర్ గా శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు, అధికారులతో కలిసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తానని అన్నారు, దశలవారీగా ప్రతి డిపార్ట్మెంట్తో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్తానని అన్నారు.

## డిపిఆర్ఓ శ్రీనివాసరావు బదిలీ



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** డిపిఆర్ఓగా పనిచేస్తున్న శీలం శ్రీనివాసరావును జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేస్తూ సమాచార శాఖ ప్రత్యేక కమిషన్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల శుక్రవారం సాయంత్రం విధుల నుంచి విడుదల చేశారు. ఎస్ శ్రీనివాసరావు స్థానంలో ఇన్చార్జిగా సహాయ పౌర సంబంధాల అధికారి ఎండి అజ్గర్ హుస్సేన్‌ను నియమించారు.

## రామగిరి సేవ సమితి అధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత....

**తెలంగాణ వీణ/మంథని:** కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ కు చెందిన గంగినేని రాజక్క గత కొద్ది కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని రామగిరి సేవ సమితి ముఖ్యులు, మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి గారు దృష్టికి తీసుకురాగా రామగిరి సేవ సమితి సభ్యుల సహకారంతో వారికి 5000 రూపాయలు మరియు 25కేజీ ల బియ్యం అందజేయడం జరిగింది. రామగిరి సేవ సమితి పేదలకు, అనారోగ్యంతో బాధపడే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విషయం తెలిపిన వెంటనే స్పందించిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకొనే వారు మమ్ములను సంప్రదించాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రామగిరి సేవ సమితి సభ్యులు ఒరే సదయ్య,కొయ్యడ పరశురామ్,మేకల మారుతి,కొప్పుల సునీల్,శీలం రాజు కుమార్,కొయ్యడ కిరణ్, గోనె రాము,కొట్టే స్వామి,ఉప్పరి అనిల్ పాల్గొన్నారు.

## కెఎల్ మాట్ పరీక్ష ఫలితలను విడుదల చేసిన మంత్రి సీతక్క






**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** హైదరాబాద్, విజయవాడ క్యాంపస్ లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో మొదటి విడతగా నిర్వహించిన కె ఎల్ మాట్ 2024 పరీక్ష ఫలితాలను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బాచుపల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులను చదవటం ద్వారా అత్యున్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉందని అన్నారు. మెరుగైన విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పరిశోధన కేంద్రాలను పరిశీలించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్, విజయవాడ క్యాంపస్ లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించే తుది విడత ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ను కూడా మంత్రి ఈ సందర్భంగా విడుదల చేశారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ప్రవేశ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా, ఉద్యోగాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీతక్క పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని, వారి భద్రత, స్వయం శక్తి వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో టిఆర్ఎస్ పార్టీ వాళ్లు చేస్తున్న పనితీరు బాగోలేదని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకి ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారని అన్నారు పనులన్నీ పూర్తయ్యాయని పరువు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

### గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించటం: ఏయిమ్ లక్ష్యం



**తెలంగాణ వీణ/చింతలపూడి:** గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించటం ఎయిమ్ ,వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర ఫైర్ , డిజస్టర్ డీజీపీ సునీల్ కుమార్ లక్ష్యం అని ఏయిమ్ జిల్లా కన్వినర్ వాసు ఆనంద్, మండల నాయకులు, రాజేంద్ర కుమార్, అన్నారు. చింతల పూడి సుప్రీంపేటకు చెందిన తగరం మధు స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ బెంగళూరుకు సెలెక్ట్ అయినా ఆర్థిక పరిస్థితులు సహకరించక పోవడంతో ఏయిమ్ రాష్ట్ర నాయకులు ఎన్ ఎస్ రాజేంద్ర దృష్టికి తీసుకురాగ వెంటనే పీవీ సునీల్ కుమార్ని సహాయం అడగగా ఆయన వెంటనే స్పందించి, అవసరం అయ్యే ఖర్చులు మొత్తం పెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రతి సంవత్సరం, చింత లపూడిలో ఎస్సై కానిస్టేబుల్, కు ఉద్యోగ అవకాశాలకు ఉచిత కోచింగ్ ఇస్తున్నారని, ఉత్తమ ఫ్యాకల్టీలతో కోచింగ్ ఇస్తున్నామని తెలిపారు. గ్రామీణ, క్రీడాకారులను, ప్రోత్సహిస్తున్నారని, అన్నారు. అందుకు చింతలపూడి నియోజకవర్గంలో, క్రీడా పోటీలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయిమ్ నాయకులు గొంది రాజు, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

### కూకట్పల్లి ఏసీపీగా శ్రీనివాసరావు నియామకం హర్షదాయకం: దరువు అంజన్న

**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కూకట్ పల్లి ఏసీపీగా శ్రీనివాసరావు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న. దరువు అంజన్న మాట్లాడుతూ, గత 13 సంవత్సరాల క్రితం శ్రీనివాసరావు ఇక్కడ సిఐగా పని చేశారని, ఆ సమయంలో పేదల పక్షాన నిలిచి వారికి రక్షణ కల్పించాడని ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించాడని, శ్రీనివాసరావు ప్రజల మనిషని కొనియాడారు, అటువంటి మహోన్నత వ్యక్తి మన ప్రాంతానికి ఏసీపిగా రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు.




## కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

**- సిఐటియు కూకట్పల్లి మండల కార్యదర్శి కృష్ణానాయక్**



**తెలంగాణ వీణ/కూకట్పల్లి:** కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూ నుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై, కార్మిక కిసాన్ మోర్చా సంయుక్తంగా నిర్వహించిన భారత్ బంద్ కార్యక్రమంలో బాగంగా,కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ కార్మిక వీధులలో ర్యాలీని నిర్వహించి, అనంతరం జేఎన్టీయూ, కూకట్ పల్లి ఆటో స్టాండ్ వద్ద బీసీ డబ్ల్యూ అడ్డాల వద్ద ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టిన సిఐటియు నాయకులు,కార్మికులు,బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినప్పటికి రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదనీ, భారత్ వెలిగి పోతుంది, అచ్చే దిన్ ఆయేగా అంటూ నినదించిన మోడీ, అచ్చేదిన్ రాలేదు గాని సచ్చే దినం వచ్చిందని కార్మిక సంఘాలు ఎద్దేవా చేశారు, శ్రామికుల నిజవేతనం 20 శాతం తగ్గిందని, ప్రపంచ దేశాల్లో భారత్ ఆకలిలో 111వ స్థానంలో ఉందని, భారతదేశ సంపదను బడా పెట్టుబడి దారులకు సంపదను ధారా దత్తం చేస్తున్నారని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారని, సింగరేణి గనులలో నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి ప్రయత్నాలు చేస్తుందని,దానిని కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను సవరించి, నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని, ఆ విధానాలను తిప్పి కొట్టాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి ,ఎందరో ప్రాణ త్యాగాల ఫలితంతో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మికులు, మళ్లీ 12 గంటల పని దినాన్ని అమలు చేసే విధంగా బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ చర్యలను కార్మికులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం రూపాయలు 26 వెలు నిర్ణయించాలని, ఈపీఎఫ్ పెన్షన్ 10 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులను పట్టణాల్లో అమలు చేయాలని, ప్రతి వ్యక్తికి రెండువందల రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు,అలాగే ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన విధంగా ఆలోచించి వారికి సహాయం చేసే విధంగా పూనుకోవాలని, రైతు చట్టాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, సుదీర్ఘ కాలంగా కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్లను నెరవేర్చాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు, భారత రాజ్యాంగాన్ని లౌకిక విధానాన్ని తారుమారు చేస్తూ, హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండా ను ముందుకు తీసుకెళ్తుందని, ఆ విధానాలను తిప్పి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం శంకర్, రాజు, రామేశ్వరరావు, సిఐటియు మండల నాయకులు రాములు, నరసింహ, లాజరు, ఆటో యూనియన్ నాయకులు అర్జున్ భీమ్ రాజ్, హిస్టరీ యాకయ్య సుధాకర్ తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మోడీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై కదం తొక్కిన కార్మిక వర్గం




**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఏలూరులో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం రాస్తారోకో చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక జూట్ మిల్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో కార్మికులతో పాటు ఆటోలు ర్యాలీ కూడా నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేపట్టారు. కార్మికులందరికీ కనీస వేతన 26,000 ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కన్నా ఆపాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు పూర్తిగా రద్దు చేయాలని, రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని,ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని పెద్దపెట్టున నినదించారు. లిసిఐటియు,ఐఎఫ్టియు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు డిఎన్వీడి ప్రసాద్, బి.వెంకటరావు, ఆర్.శ్రీనివాసడాంగే లు మాట్లాడుతూ రైతు,కార్మిక వ్యతిరేక నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా ప్రతిఘటన తీవ్రమవుతుందన్నారు. సామాన్య ప్రజలకు అందనంత దూరంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న కోట్లాదిమంది ప్రజల కోసం కాకుండా అంబానీ,ఆదానీ లాంటి కార్పొరేట్ ల కోసమే నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలపై వేసే పనుల ద్వారా ఏటా లక్షల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వం పొందుతుందని విమర్శించారు.దేశం కార్మిక వర్గం 75 ఏళ్లుగా పోరాడి సాధించిన కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ ల పేరుతో నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. దేశంలో ఉన్న కోట్లాదిమంది కార్మికవర్గం చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారని, వారందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఈ పదేళ్ల కాలంలో నిరుద్యోగులకు మొండి చేయి చుపారన్నారు. దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని విమర్శించారు.సిపిఎం,సిపిఐ జిల్లా కార్యదర్శులు ఏ.రవి, ఎం. కృష్ణ చైతన్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కే. శ్రీనివాస్, బండి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ దేశ రాజధానిలో రైతాంగం చేస్తున్న పోరాటంపై బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడం అన్యాయమన్నారు. సంవత్సర కాలం పైగా రైతాంగం దేశ రాజధాని లో చేపట్టిన పోరాటం ఫలితంగా మూడు నల్ల చట్టాలను గతంలో బిజెపి ప్రభుత్వం రద్దు చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టాన్ని తెస్తామని, 2021 విద్యుత్ చట్ట సవరణ బిల్లు వెనక్కి తీసుకుంటామని రైతాంగానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఫలితంగా రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారన్నారు. రైతాంగంపై విచక్షణ రహితంగా టియర్ గ్యాస్ ప్రయోగించడం,డ్రోన్లు ఉపయోగించడం దుర్మార్గమన్నారు. తక్షణమే రైతాంగంతో చర్చించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో వల్ల పాత బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్తంభించిపోయింది. ఈ కార్యక్రమంలో లిఏఐటియుసి నాయకులు కే.కృష్ణమాచార్యులు, పుప్పాల కన్నబాబు, ఏ అప్పలరాజు, భజంత్రీ శ్రీనివాసరావు, కడుపు కన్నయ్య, మహిళా సమాఖ్య నాయకులు వి. శ్యామల, ఎం.యామిని, పొట్టేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్,వి దత్తు, డి లక్ష్మణమూర్తి,కాటూరి శ్రీధర్,పి.పోతురాజు లిఐఎఫ్టియు నాయకులు యర్రా శ్రీనువాస రావు, %ూణుూఖ% జిల్లా అధ్యక్షులు కాకి నాని, %వీ%.అప్పారావు, జి. రాంబాబు, నాయకులు , పల్లి గంగరాజు,మంగరాజు రాము,కాకర్ల శ్రీనివాస్,మట్టా తిరుపతిరావు, సందకం అప్పారావు, విజయ్, రమణ, సింహాచలం, కె అప్పారావు పండు, రవణమ్మ,సత్యవతి, సింహాచలం ,శివ, సాయి, రంగల అప్పారావు, లిసిఐటియు నాయకులులివి సాయిబాబు, బి.జగన్నాథం,పి.కిషోర్, జె.గోపీ, వివిఎన్ ప్రసాద్, దేవి, రజని, భవాని ,కనకారావు ఇందిరా,కమల, శ్రీరాం ప్రసాద్, ఇసాక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎంఎల్ఏ మాజీ మంత్రి గడ్డం వినోద్కు వినతి పత్రం

**- హైదరాబాదులో మాల భవన్ ఏర్పాటు చేయాలి - ఏబీసీడీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం - మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డా పసుల రాంమూర్తి - రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** హైదరాబాద్లోని బెల్లంపల్లి ఎంఎల్ఏ మాజీ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామిని కలిసి మాల మహానాడు ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగి ంది. కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ వర్గీకరణ కు మద్దతు తెలుపవద్దని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్ లు కోరారు.బీజేపీ ప్రభుత్వం దళితుల ను చిల్చడానికి కుట్ర చేస్తోంది అన్నారు ఏడుగురు జడ్జి లచే కమిటీ వేసి సుప్రీం కోర్టులో వాదనలు విన్నారన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాదిగలు బీజేపీ కి మద్దతు ఇచ్చినా సంగతి మీకు తెలిసిందే అన్నారు మాలలు మాత్రం కాంగ్రెస్ పార్టీని మద్ధతు చెప్పి గెలిపివ్వడం జరిగింది అన్నారు గత ప్రభుత్వం ధరణి పథకాన్ని తీసుకవచ్చి దళితుల పొట్టకోట్టారారని మండిపడ్డారు లక్షలాది ఎకరాల భూమి తిరిగి దళితులకు ఇప్పించాలని కోరారు అసందు భూములకు పట్టాలు ఇవ్వాలని పార్టీ కోసం కష్ట పడ్డా మాలలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వి ఆర్ ఓ వి ఆర్ ఏ లను తిరిగి వారి స్థానాల్లో వారికి పోస్టులు ఇవ్వాలని కోరారు హైదరాబాద్ కేంద్రంగా మాల భవాన్ నిర్మించాలని కోరారు రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద స్థాయిలో ఉద్యమాలు చేపడతామని రాష్ట్రంలో ఉన్నటువంటి మాల బిడ్డలు మేధావులు కర్షక కార్మిక మన మాలకుల బాంధవులందరూ కలిసి ఉద్యమాలకు సిద్ధం కావాలని లేకపోతే రాబోవు రోజుల్లో మాలలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని మతతత్వ పార్టీ అయిన బిజెపి కొంతమందికి డబ్బులు ఇచ్చి పదవుల ఆశలు చూపించి దళితుల మధ్యలో చీలిక తీసుకువచ్చి ఒక వర్గాన్ని ఓట్ల శాతం పెంచుకోవడానికి ఒక జాతిని పెంచి పోషిస్తూ మాల జాతి ఉనికిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న మతతత్వ పార్టీ బీజేపీ మత్తులో ఉన్న మాదిగ నేతల తలదించే విధంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. జాతీయ ఉపాధ్యక్షులు ముత్యమాల పుల్లయ్య జాతీయ కార్యదర్శి కాసార్ల యాదగిరి రాష్ట్ర ఉపాధ్యక్షులు సొగల కిష్టయ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సేనుషియా సెలూన్ లాంజ్ ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి




**తెలంగాణ వీణ/అత్తాపూర్:** హైదరాబాదీలకు సరికొత్త అనుభూతిని అందించే విలాసవంతమైన ఎస్సేనుషియా సెలూన్ లాంజ్ను చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అత్తాపూర్లో ప్రారంభించారు. అందాల ప్రపంచంలో ఇది మరో మెట్టు అని, వ్యక్తిగత సౌందర్యం, కేశ సంరక్షణ కోసం అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడే విధంగా, ఆధునిక పద్దతుల్లో సేవలు అందించేందుకు అత్తాపూర్లో ఏర్పాటు చేయడాన్ని ఎంపీ రంజిత్ రెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎస్సేనుషియా సెలూన్ లాంజ్ నిర్వహకులు స్వాతిరెడ్డిని అభినందించారు. స్త్రీలతో పాటు పురుషులకు కూడా హెయిర్ కటింగ్, స్టైలింగ్, కలరింగ్, ఫేషియల్, చేతులను, పాదాలను అందంగా తీర్చిదిద్దే పద్దతి, స్కిన్ కేర్.. ఇలాంటి ఎన్నో సర్వీసులుతో కూడిన ఎస్సేనుషియా సెలూన్ లాంజ్ ఈ తరం యువతకు చక్కని వేదిక అని టెలివిజన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షరీఫ్ అన్నారు. దూరదర్శన్ మాజీ డైరెక్టర్ విజయ భగవాన్ , ప్రముఖ న్యాయవాది సురేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహకులకు శు భాకాంక్షలు అందించారు.యువత ఆలోచనల తగిన రీతిలో సౌందర్య కాంక్షలను దృష్టిలో పెట్టుకొని నగరం నడి బొడ్డున ప్రపంచ స్థాయి సెలూన్ "ఎసెన్షియా సెలూన్ లాంజ్"ను ఏర్పాటు చేసినట్టు సెలూన్ లాంజ్ నిర్వహకులు స్వాతిరెడ్డి తెలిపారు. పురుషులకు, స్త్రీలకు ఆధునిక స్టైల్స్ లో, ఫ్యాషన్లలో సేవలు అందిస్తూ సరికొత్త ఫ్యాషన్ పరిచయం చేస్తామన్నారు. యువతరానికి నచ్చిన, మెచ్చిన సత్వర సంతృప్తికర సేవలు అందించడానికి ఆధునిక ఫ్యాషన్లలో ట్రైనింగ్ పొందిన ఎక్స్పర్ట్స్ తమ దగ్గర ఉన్నారని తెలిపారు. స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పించడంలో ఎస్సెనుషియా సిబ్బంది ముందుంటారని ఎస్సెనుషియా నిర్వహకులు స్వాతిరెడ్డి చెప్పారు. అంతేకాదు స్పెషల్ మేకప్తో పెళ్లికూతురును అందాల రాణిగా తీర్చిదిద్దుతామన్నారు. గోళ్ల అందాన్ని ఇనుమడింపజేసేందుకు పెయింట్, డెకొరేట్ వంటి నెయిల్ ఆర్ట్ సేవలు అందిస్తున్నామన్నారు. కాఫీ, జ్యూస్ తాగుతూ, ఆహ్లాదకరమైన సంగీతం వింటూ ఎస్సెనుషియా సర్వీసులు అందుకునే అవకాశం ఇక్కడ మాత్రమే లభిస్తుందని నటుడు సోహెల్ అన్నారు. చిన్నచిన్న లోపాలు కూడా బయటకి కనిపించకుండా చేసేందుకు హెయిర్ బ్రష్, హెచ్డీ మేకప్ టెక్నిక్స్ ఉపయోగిస్తున్నారని, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే సకల సాంకేతికత, నైపుణ్యత, సృజనాత్మకత, ప్రపంచ స్థాయి శిక్షణ పొందిన నిపుణులు అత్తాపూర్లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సోషల్ మీడియా ఇన్ఫ్లూయేన్సర్స్ తెలిపారు.



# పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి

**కొత్త ప్రతిపాదనలు వెంటనే అమలు చేయండి: కార్పొరేటర్ బన్నాల**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డ్ విభాగం అధికారులతో పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్ కార్యాలయంలో డీజీమ్ రాజనీకాంత్ ఏజీఎం సత్యనారాయణ తో డివిజన్లోని పలు పెండింగ్ పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీఎం రజనీకాంత్ ఏజీఎం సత్యనారాయణతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రారంభించిన పనులను, పెండింగ్ పనుల వివరాలు తెలుసుకుని, ఎన్నికల కోడ్ వల్ల ఆగిన పనులను వెంటనే కాంట్రాక్టర్లతో త్వరితగతిన ప్రారంభించాలని కోరడం జరిగింది,ఓ ఆర్ ఆర్ పేస్ 2 ద్వారా నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేసిన విధులలో వెనువెంటనే జంక్షన్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా చిల్కానగర్ బీరప్ప గడ్డ ప్రాంతంలో త్వరత గతిన జంక్షన్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సప్లై లో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించడం జరిగింది, అదేవిధంగా బీరప్ప గడ్డ లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ కొరకు, ధర్మపురి కాలనీలో, సాయిరాం నగర్ కాలనీలో, నార్త్ కళ్యాణపూరి, చిల్కానగర్ లోని హనుమాన్ టెంపుల్ నుండి మర్ల మైసమ్మ టెంపుల్ వరకు శివాలయం నుండి బొడ్రాయి వరకు, తదితర ప్రాంతాల్లో కొత్త ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా కోరడం జరిగింది, పనులు జరిగే సమయంలో అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పనులను పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో వాటర్ స్వేవ్యారేజ్ బోర్డ్ అధికారులు డీజీమ్ రజినీకాంత్ ఏజీఎం సత్యనారాయణ వర్క్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల రెడ్డి,బింగి శ్రీనివాస్ ,బాణాల నారాయణరెడ్డి, అశోక్ చారి, శ్యామ్, బాలు,మొదలగు వారు పాల్గొన్నారు.

# ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా వరంగల్ హైవేపై రాస్తారోకో



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడిపల్లి మండలంలో బోడుప్పల్, పిర్జాదిగూడ కార్పొరేషన్ల ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె లో భాగంగా ఉప్పల్ బస్ డిపో ఎదురుగా వరంగల్ హైవేపై రాస్తారోకో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందూరి కరుణ కుమారి, మేడిపల్లి మండల సిపిఐ,సిపిఎం పార్టీ కార్యదర్శిలు రచ్చ కిషన్, సృజన, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దండు రమేష్, సిఐటియు రాష్ట్ర నాయకులు బాల నరసింహ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధును దేశవ్యాప్తంగా విజయవంతం చేయడం జరిగినది. కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల పై చార్జిషీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేయడం జరిగింది. కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జెయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనిట్స్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో పాల్గొనడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమ్మె- గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చాము.కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయింది. అయినా రైతాంగ, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. భారత్ వెలిగిపోతుంది. అచ్చే దిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మ నిర్భర్ భారత్, మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి జరగలేదు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీని ఇచ్చారు. నేడు ఉద్యోగ కల్పన పడి పోయింది. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట సాయికి చేరింది. శ్రామికుల నిజవేతనాలు 20% తగ్గిపోయాయి ప్రపంచంలోనే 125 దేశాలలో ఆకలిలో భారత్ 11వ స్థానంలో ఉంది. బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట సాయికి చేరాయి. పేదల వాస్తవ ఆదాయం 11% పడిపోయింది.ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వం ఆయాంలోనే ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుంచి 50% వరకు పెరిగాయి, పెట్రోల్ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వ పన్నుల వాటాను 243 శాతానికి పెంచింది. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లు తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్థ పలికింది. సమ్మె హక్కును కాలరాస్తున్నదని పి.ఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నదని. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుందా అని కాంట్రాక్టర్ లేబర్ విధాన్ని అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమదోపిడికి గురి చేసిందని. కనీస వేతనం నెలకు 26000/- నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదు. కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఈపి ఎస్ పెన్షన్ నెలకు రూ10000/- పెంపు, సిపిఎస్ ను రద్దుచేసి, పాత పెన్షన్ (ఓపిఎస్) ను పోరాధన వ్యతిరేకిస్తున్నది. కేంద్రంలో ఉద్యోగాలకు 8వ, పే కమిషన్ ను నిర్ణయించడం జాప్యం చేస్తుందని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర కోశాధికారి పారిజాన్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. ప్రమీల, సిపిఎం నాయకులు జంగయ్య ,శైలజ, బికేఎన్యు మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, పాండు, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దండు మదర్, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎల్లమ్మ, జ్యోతి, మహేశ్వరి, ఇస్తారి, సోమరాజు, జి నాగరాజు, పి ఆండాలు, నాగమణి పాల్గొన్నారు.


# ఉప్పల్ నూతన డిప్యూటీ కమిషనర్గా జి ఆంజనేయులు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి బదిలీ అయి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్గా జి ఆంజనేయులు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు, అధికారులతో రాజకీయ నాయకులతో కలుపుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తానని అన్నారు, దశలవారీగా ప్రతి డిపార్ట్మెంట్తో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్తానని అన్నారు.

# అర్వి ట్రావెల్స్ వారి ఆధ్వర్యంలో తనికెళ్ళ భరణి చేతుల మీదుగా లక్కీ డిప్ విజేతల ప్రకటన





**తెలంగాణ వీణ/కూకట్పల్లి:** అర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, గత 45 రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన, ట్రావెల్ ఎక్స్పో 2024 కు అనూహ్య స్పందన లభించింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తనికెళ్ళ భరణి లక్కీ డిప్ విజేతలను ప్రకటించారు, ఈ నేపథ్యంలో కూకట్ పల్లిలో గల ఆర్ వి టూర్స్ ఆండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, హెడ్ ఆఫీస్ పక్కనే గల హోటల్ డైన్ ఇన్ చైనా బ్యాంకిట్ హాల్ లో, శుక్రవారం ఉదయం పది గంటలకు నిర్వహించిన , లక్కీ డిప్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తణికెళ్లభరణి చేతుల మీదుగా 10 మంది లక్కీడిప్ విజేతలను ప్రకటించారు,మొదటి ఐదుగురు విజేతలకు ,యూరప్ ,దుబాయ్,చార్ధామ్ ,షిమ్లా మనాలి , కాశ్మీర్ , ట్రిప్ ని ఉచితంగా అందించారు . - మొదటి విజేత ఎన్. రఘునాధ రావు , రెండవ విజేత సి.వి.ఎస్ సాయినాథ్ , మూడవ విజేత మూర్తి రెడ్డి , శేఖర్ రెడ్డి , నాల్గవ విజేత నీలి అశోక్ కుమార్, ఐదవ విజేత సి హెచ్ లక్ష్మి దేవి, అలాగే తిరుపతికి సంబందించిన మరో ఐదుగురు విజేతలను కూడా ప్రకటించారు. తిరుమల తిరుపతి దర్శనానికి సంబందించిన ప్యాకేజీ విజేతలు ఐదుగురు గుజ్జ గంగారావు , కె. శశి రేఖ , వెంపటి రాధా కృష్ణ ,ఎన్ . నరసింహులు ,ఉల్లి విజయ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కష్టమర్లకు ,శ్రేయోభిలాషులకు , మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు ఆర్ వి సంస్థ అధినేత ఆర్వి రమణ.

# కాంగ్రెస్‌లో చేరిన అల్లు అర్జున్ మామ "కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గడ్డం రవికుమార్"



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్ చార్జి గా వ్యవహరించిన ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్ లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జీ దీపాదాస్ మున్షీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లను కాపాడండి



**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** సూరారంలో ఆర్కే ట్రాన్స్పోర్ట్ యజమాని నాదేళ్ల చంద్రమౌళిలిగారు స్థానికంగా బొంతపల్లి, కాజిపల్లి,బొల్లారం పరిశ్రమలకు 30 నుంచి 40 బస్సులలో ఉద్యోగస్తులను ప్రతిరోజు మూడు షిఫ్టులు వివిధ కంపెనీలకు చేరవేస్తాడు తిరిగి వచ్చేటప్పుడు డ్రైవర్లు దుండిగల్ నుండి అమీర్పేట్ వరకు ప్రయాణికులను తక్కువ డబ్బులు తీసుకొని రవాణా చేయుచున్నారు అందులకు స్థానికంగా ఉండే ప్రయాణికుల ఆటోలు ఉపాధి కోల్పోయి తీవ్ర నష్టాల్లో తెలంగాణ ఆటో యజమానులు ప్రభుత్వం మహిళలకు ఉచిత రవాణా వల్ల మాకు చాలా నష్టం జరుగుతున్నదని అందుకు ఆర్కే ట్రాన్స్పోర్ట్ వారు ఆయా డ్రైవర్లకు ప్రయాణికులను తీసుకోకుండా హెచ్చరించాలని మా యొక్క ఉపాధిని కాపాడాలని యజమానికి లిశ్రీ కోల రవీందర్ ముదిరాజ్ సామాజిక కార్యకర్త ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది అందులకు చంద్రమౌళి గారు స్పందిస్తూ అట్టి డ్రైవర్లపై చర్య తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఇందులో సుమారు 60 మంది ఆటో యజమానులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలి




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఓటు హక్కు ఉన్న ప్రతి వారు తప్పని సరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఏలూరు ఎలక్షన్స్ డిప్యూటీ తహసిల్దార్, లాం విద్య సాగర్ అన్నారు.ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం డిగ్రీ కళాశాల విద్యార్థులతో స్వీప్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ 17సం. నిండిన విద్యార్థులు అందరు ఓటరుగా నమోదు కావచ్చునని, 18 సం.. నిండిన తరువాత ఓటు హక్కు కల్పించబడుననియూ, ఓటు హక్కు ఉన్న ప్రతి వారు తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నరు .కుల, మత, ప్రాంత లకు అతితముగా విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేప్రతిభావంతులను ఎన్నుకోవడము ద్వారా ప్రజాస్వామ్యని పరిరక్షించుకొనవలన్నారు. పోలింగ్ రోజున వాతావరణం అనుకూలంగా లేదు అని అనగా ఎండ, వాన, చలి కారణములు చేత, ఓటు హక్కును వినియోగించుకోకపోవడం వలన ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని తెలియజేసారు.విద్యబుద్ధులతో పాటు ఓటు హక్కును వినియోగించుకొన విషయములో భాద్యతగా ఉండవలన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.గిరి బాబు ,వైస్ ప్రిన్సిపాల్ కె. అజయ్ కుమార్,కళాశాల అధ్యాపకులు ,కళాశాల బోధనేతల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జెల్లీ మోహన్ జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిథి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిలుక నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెల్లీ మోహన్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసం వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ తొలి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, చిలకానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గజ్జల సత్యరాజ్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నెర్ధం భాస్కర్ గౌడ్, గుడి మధుసూదన్ రెడ్డి, కొంపల్లి రవీందర్, కోల రవికుమార్ గౌడ్, నర్సింగ్ రావు, శేఖర్, రాజ్యలక్ష్మి, జల్లి ప్రశాంత్, విజయ్, అజయ్ కుమార్ గౌడ్ ,తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** హౌసింగ్ బోర్డ్ అమీర్పేట్ డివిజన్లోని మంగాపురం లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారి కల్యాణోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ సీత రామ్ రెడ్డి ,పోలేపక అంజయ్య,గుర్రాల సంతోష్ రెడ్డి ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి , ఉదయ్ కిరణ్ కుమార్, భూపాల్ రెడ్డి, సురేష్ గౌడ్, సుబ్బు ,సంజీవరెడ్డి, సాంబయ్య, జయరాజు, శ్రీకాంత్ జయ రావు, సునీల్, స్వర్ణలత, జోతి,స్వప్నలు పాల్గొన్నారు.

# టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాల పంపిణీలో మందాడి



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** కేపీహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు , 3వ ఫేస్ లోని మహిళా మండలి భవనం లో, ఖార్డ్ సంస్థ వారు నిర్వహిస్తున్న మహిళల స్వయం సమృద్ధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా, కుట్టు మిషన్ టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో, మరియు ఖార్డు స్వచ్ఛంద సంస్థ వారు నియోజకవర్గంలోని మహిళలు, ఆర్థికంగా ఉన్నతి సాధించాలన్న సంకల్పంతో వారికి తగిన శిక్షణ అందించి ఉపాధి మార్గం చూపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే ఇటువంటి మంచి కార్యక్రమాలను మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. ఖార్డు సంస్థ నిర్వాహకురాలు మంజుల,డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా ఉప్పల్ సమస్యల పట్ల గళమెత్తి పరిష్కారం చూపాలన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ/ఉప్పల్:** శాసనసభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతు చెరువులను అభివృద్ధి చేయాలని గుర్రపు డెక్క తొలగించాలని డ్రైనేజీకి,సిఎం సహాయనిధి చెక్కులు, ఎస్టిపిలు, రోడ్ల సంబంధించిన అంశాలకు పరిష్కారం చూపాలని మాట్లాడారు.ఉప్పల్‌కు మంజూరైన వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం...
జనరల్
NEWS
శనివారం 17 ఫిబ్రవరి 2024


### ఆద్యాత్మిక చింతనతో
# మానసిక ప్రశాంతత

**- సీబీయం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాద**



**తెలంగాణ వీణ/అచ్చంపేట:** ఆద్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరు ఆద్మత్మిక మార్గంలో నడవాలని సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్, అమ్రబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాద కోరారు. శుక్రవారం అచ్చంపేట మండలంలోని అంకిరోని పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి అనురాధ భూమి పూజ చేశారు. అంతకు ముందు రథసప్తమి ఉత్సవాలలో భాగంగా అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి రథోత్సవలంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యణోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బాల్ కిషన్, ఘూన్సీరం, హన్మంతులు అర ఎకరం భూమిని విరాళంగా ఇచ్చారు. ఈకార్యక్రమంలో నేతలు జైపాల్ నాయక్, సునీత, నర్సయ్య, రాందాసు, శంకరయ్య, భూపాల్ నాయక్, శ్రీనువాస్ నాయక్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ మంద శ్యామ్ ఆధ్వర్యంలో తూర్పు ఉపాధ్యక్షులుగా అజార్ షరీఫ్ సయ్యద్



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీని బలోపేతానికి బీసీ ఎస్సీ ఎస్టీ లానే కాకుండా మత మైనార్టీలు కూడా బహుజన్ సమాజ్ పార్టీకి బలంగా మారనుంది వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ మంద శ్యామ్ ఆధ్వర్యంలో మరియు వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను అనిల్ కుమార్ ఆదేశాల మేరకు అజార్ షరీఫ్ సయ్యద్ ని తూర్పు ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది.

## బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్‌కి స్వాగతం




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** బాలల హక్కుల పరిరక్షణ ప్రాంతీయ స్థాయి కన్వర్జెన్స్ సమావేశంలో పాల్గొనేందుకు ఏలూరు వచ్చిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డా.కేశలి అప్పారావు ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు.

## రోడ్డు భద్రతలు పాటించాలి

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ప్రతి ఒక్కరి జీవితంలో రోడ్డు భద్రత ఒక భాగం కావాలని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాల్లో భాగంగా శుక్రవారం ఏలూరు ఎస్పీ కార్యాలయములో పట్టణం లోని పాఠశాలలు మరియు కళాశాల అధ్యాపకులకు రోడ్డు భద్రతపై శిక్షణ కార్యక్రము నిర్వహించారు. శిక్షణ పొందిన అధ్యాపకులు వారి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తారని అలాగే క్విజ్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రోడ్డు భద్రతపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించినవారవుతారని తెలిపారు. జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి, డిఎస్పీలు ప్రభాకర్, శ్రీనివాసులు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కెవిఎస్.ప్రసాద్, జి.ప్రసాదరావు, రహదారి భద్రత వైద్యురాలు జి.మౌనిక పాల్గొన్నారు.




# కార్మిక చట్టాలను కాలరాసి కార్పొరేట్ శక్తులకు వంత పాడుతున్న మోడీ

**- రైతులు పండించే పంటకు కేంద్ర మద్దతు ధరను ప్రకటించాలి**

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్**




**తెలంగాణ వీణ/అచ్చంపేట:** దేశంలో కార్మిక చట్టాలను కాలరాసి కార్పరేట్? శక్తులకు ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం వంత పాడుతుందని సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షుడు మల్లేశ్ ఆరోపించాడు. దేశ వ్యప్తంగా నిర్వహించిన సార్వాత్రి సమ్మెలో బాగంగా అచ్చంపేట పట్టణంలో సంఘటిత ,అసంఘటిత కార్మికుల ఆద్వర్యంలో కార్మికులు సమ్మె నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కార్మికులకు సీఐటీయూ, గిరిజన సంఘాల నేతలు మద్దతు పలికారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు. రైతులు పండించే పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, వివిద సంఘాల నాయకులు నిర్మల, పర్వతాలు, పార్వతమ్మ, మంజుల, భారతి, సృజన, జయప్రద, కృష్ణ వేణి, నిరంజన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె .రత్న ప్రసాద్ వట్లూరులోని ఐ టి డి సి హాలు నందు శుక్రవారం "మహిళా సాధికారత మరియు మహిళా రక్షణ చట్టాలు"(పోష్ యాక్ట్) అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు పనిచేసే ప్రదేశాల్లో తప్పనిసరిగా ఆంతరంగిక కమిటీలను ఏర్పాటు చేయాలని, పదిమంది మించి ఉద్యోగులు పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉందని, అక్కడ పనిచేస్తున్న మహిళలకు ఏమైనా సమస్యలు ఎదురైన సంబంధిత కమిటీ ముందు ఫిర్యాదు చేయవచ్చుని, ఆ కమిటీలు ఆ ఫిర్యా దుదారుల వివరాలను గోప్యంగా ఉంచాలని తెలియజేశారు.పదిమందిలోపు పనిచేస్తున్న కార్యాలయాలలో మహిళలకు ఏ విధమైన సమస్యలు ఎదురైన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఉంటుందని ఆ కమిటీ ముందు ఫిర్యాదు చేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే ఎటువంటి న్యాయసహాయం కావలసిన అన్ని పనివేళల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. నేషనల్ వుమెన్ కమిషన్ ట్రైనీ బి.శ్రీలక్ష్మీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు చేయబడాయని ఈ చట్టాలను అవసరమైనప్పుడు సరైరీతిలో ఉపయోగించాలని తద్వారా చట్టాల యొక్క ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. అలాగే గృహిణి లకు కుటుంబ పరంగా ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి గృహహింస, వరకట్న నిషేధం మొదలైన చట్టాలను ఏర్పాటు చేశారని, ఈ చట్టాలను ఉపయోగించుకుని మహిళలు సామాజిక అభివృద్ధిలోకి రావాలని సూచించారు. అలాగే మహిళా ఉద్యోగులకు పురుష ఉద్యోగులతో సమానమైన పనికి సమానమైన వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులకు కానీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కానీ తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్ట్ మేనేజర్ అనిత పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలకు చింతలపూడిలో సమ్మె బంద్




**తెలంగాణ వీణ/చింతలపూడి:** బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా చింతలపూడి పట్టణంలో పారిశ్రామిక సమ్మె లో భాగంగా బైపాస్ రోడ్డు వద్ద నుంచి పాత బస్టాండ్ బోసు బొమ్మ సెంటర్ మీదుగా ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ఏఐటియుసి,సిఐటియు అనుబం ధ కార్మిక సంఘాలైన ముఠా కార్మికులు మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ ఆశ, ఏపీ రైతు సంఘం కార్యకర్తలు వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి దొంత కృష్ణులు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు పరుస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి మతోన్మాద ప్రభుత్వం వాటిని అమలు పరచడంలో విఫలం చెందిందని అదేవిధంగా మూడు రైతాంగ నల్ల చట్టాలను తీసుకువస్తే వాటికి వ్యతిరేకంగా సంవత్సరం పాటు 500 రైతు సంఘాలు పోరాటం చేయగా వాటిని రద్దు పరుస్తానని హామీ ఇచ్చిన మోడీ వాటిని మరలా అమ్మలపరచడానికి ప్రయత్నం చేస్తున్నాడని దీనిని నిరసిస్తూ రైతు సంఘాలు చలో ఢిల్లీకి పిలుపునిస్తే పంజాబ్ హర్యానా బార్డర్లలో రైతులు ఢిల్లీకి రాకుండా సిమెంట్ గోడలు భారీ గేట్లు రోడ్లపై మేకులు కొడుతున్నారని వాటిని లెక్కచేయకుండా రైతాంగమంతా ఢిల్లీకి వస్తుంటే భాషా వాయు ప్రయోగాలు డియర్ గ్రాస్ ప్రయోగాలు చేస్తున్నాయని ఒకపక్క చర్చలు అంటూ మరోపక్క లాఠీ చార్జీలు చేస్తున్నారని వెంటనే ఎం ఎస్ పి ని అమలు చేయాలని రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఈ సందర్భంగా వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సార్వత్రిక సమ్మెకు సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సంఘీభావం తెలిపారు ఈ ప్రదర్శనలో ముఠా కార్మికులు వీరబాబు, నాగు,శ్రీను వెంకటేశ్వరరావు, మున్సిపల్ కార్మికులు వెలగాడి అనురాధ వెలగాడి పద్మ వడిత్య బాలు కిరణ్, వలి,వెంకటయ్య శ్రీరామ్ కోటయ్య విజయరాజు, నాగరాజు,సిఐటియు మండల కార్యదర్శి బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి సత్యనారాయణ ముల్ల గిరి అలెగ్జాండర్, అంగన్వాడి వర్కర్స్ జి అంజమ్మ,మంగ, సరోజినీ, మాణిక్యం, జి సరళ, ఆశా వర్కర్స్ బి సరళ, సుభద్ర, సిపిఐ మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్, ముల్లగిరి నాగేశ్వరరావు ఏపీ రైతు సంఘం నాయకులు టి ప్రసాద్,టి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య బాల రాముని దర్శించుకోవడం ఎంతో అదృష్టం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్**

**- రామ భక్తులకు స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేసిన నరేంద్ర మోడీకి ధన్యవాదాలు**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** అయోధ్య బాల రాముని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి అయోధ్య బయలుదేరుతున్న రామ భక్తులను బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే అధికారులతో చర్చించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 500 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో నిర్మితమై బాల రాముని ప్రాణ ప్రతిష్ట చేసిన అనంతరం అయోధ్య బాల రాముని దర్శించుకునేందుకు కేంద్ర ప్రభుత్వము భారతీయ రైల్వే అయోధ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్తా పేరుతో స్పెషల్ ట్రైన్లు నడపడం చాలా సంతోషకరమని అన్నారు. రామ భక్తులు ట్రైన్ ఎక్కిన దగ్గర నుండి భోజనము వసతి అన్ని సౌకర్యాలను పూర్తిగా ట్రస్ట్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ జిల్లాకు స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బైరి నిర్మల, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ, కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీధర్, పోడియం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ గ్రీవెన్స్‌లో 14 అర్జీలు స్వీకరణ: జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ ఏలూరు:** ఉద్యోగులు మరింత స్వేచ్ఛగా, సమర్థవంతంగా పనిచేయడానికి ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల ఉద్యోగుల నుండి విజ్ఞాపనలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్న సర్వీస్ సమస్యలు పరిష్కారం అయితే వారు మరింత స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేయడానికి దోహదపడుతుందన్నారు. ఉద్యోగుల సర్వీసు మేటర్స్, పెన్షన్ సమస్యలు, ఆర్థికపరమైన అంశాలు, క్రమశిక్షణ కేసులు, తదితర సమస్యలపై విజ్ఞాపనలను ఉద్యోగుల గ్రీవెన్స్ నందు అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈరోజు నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 14దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. పుష్పమణీ, కలెక్టరేట్ ఏవో కె. కాశీ విశ్వేశ్వరరావు ఉన్నారు..

## బీసీ కులగణన సమగ్ర తీర్మానం పట్ల హర్షం....

**- శాలువాతో సన్మానించిన కుందారం గణేష్ చారి..**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బీసీ కులగణన సమగ్ర తీర్మానాన్ని అసెంబ్లీలో తీర్మానించి బిల్లును ప్రవేశ పెట్టడం పట్ల బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం పెట్టి ఆమోదించిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్న ప్రభాకర్, స్పీకర్ ప్రసాద్ ను కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుందారం గణేష్ చారి మాట్లాడుతూ బీసీ కుల గణన సమగ్ర బిల్లును ఆమోదించడం వల్ల బీసీలకు రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ దిశగా ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడం గొప్ప పరిణామన్నారు. అందుకు బీసీ పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు కోసం బీసీ సంఘాలు కుల సంఘాలు అనేక పోరాటాలు చేశాయని వారు గుర్తు చేశారు. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. దేశం అంతా గర్వించదగ్గ నిర్ణయమని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నేతలు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన షట్లర్లు.. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పతకం ఖరారు

మలేషియాలో జరుగుతున్నబ్యాడ్మింటన్ ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత మహిళా షట్లర్లు చరిత్ర సృష్టించారు. క్వార్టర్ ఫైనల్లో హాంకాంగ్‌పై అద్భుత విజయంతో తొలి పతకం ఖరారు చేశారు. గ్రూప్ దశలో బలమైన చైనా కోటను బద్ధలు కొట్టిన మన షట్లర్లు శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో హాంకాంగ్‌ను 3-0తో చిత్తుగా ఓడించారు. ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు అష్మిత చలిహ, డబుల్స్ క్రీడాకారిణులు అశ్విని పొన్నప్ప, తనీషా క్రాస్టోలు హాకాంగ్ ప్లేయర్లను మట్టికరిపించారు.గాయం కారణంగా సుదీర్ఘ విరామం తీసుకున్న సింధు తనకంటే తక్కువ ర్యాంకర్ లొ సిన్ యాన్ హ్యాపీకి చుక్కలు చూపించింది. మూడు సెట్ల పోరులో 21-7, 16-21, 21-12తో గెలుపొందింది. మహిళల డబుల్స్‌లో పొన్నప్ప, తనీషా జోడీ 18 ర్యాంక్‌లో ఉన్న యంగ్ నగా టింగ్, యంగ్ పూ లామ్‌లను 35 నిమిషాల్లోనే చిత్తు చేశారు. యంగ్ సుమ్ యూతో జరిగిన మ్యాచ్‌లో అష్మిత చివరిదాకా పోరాడి టైగా ముగించింది. దాంతో, భారత బృందం సెమీఫైనల్లో అడుగుపెట్టి కనీసం కాంస్య పతకం ఖాయం చేసింది.

## రెండో ఇండియన్.. నాలుగో స్పిన్నర్.. రాజ్‌కోట్‌లో అశ్విన్ స్పెషల్ రికార్డులు..

టీమిండియా వెటరన్ ఆఫ్‌స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టెస్టులలో మరో అరుదైన ఘనత అందుకున్నాడు. ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ టెస్టులో అశ్విన్.. 500 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో భాగంగా ఆ జట్టు ఓపెనర్ జాక్ క్రాలేను ఔట్ చేయడంతో అశ్విన్.. ఐదొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. అశ్విన్ ఈ ఘనత సాధించడంతో అతడు పలు రికార్డులను అందుకున్నాడు. భారత్ తరపున అత్యధిక వికెట్లు సాధించిన అనిల్ కుంబ్లే తర్వాత రెండో స్థానంలో ఈ తమిళ తంబీయే ఉన్నాడు.అంతర్జాతీయ స్థాయిలో టెస్టులలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో అశ్విన్ 9 వ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో లంక దిగ్గజం ముత్తయ్య మురళీధరన్.. 800 వికెట్లతో ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. ఆ తర్వాత ఆసీస్ స్పిన్ దిగ్గజం షేన్‌వార్న్ (708) ఉండగా.. ఇంగ్లండ్ సీనియర్ బౌలర్ జేమ్స్ అండర్సన్.. 696 వికెట్లతో మూడో స్థానంలో నిలిచాడు. కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), గ్లెన్ మెక్‌గ్రాత్ (563), కోట్నీ వాల్ష్ (519), నాథన్ లియాన్ (517)లు అశ్విన్ కంటే ముందున్నారు.**నాలుగో స్పిన్నర్..** టెస్టులలో 500 ప్లస్ వికెట్లు తీసుకున్న నాలుగో స్పిన్నర్‌గా



అశ్విన్ నిలిచాడు. ఈ జాబితాలో మురళీధరన్ అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాత షేన్ వార్న్, నాథన్ లియాన్‌లు ఉన్నారు. అశ్విన్ నాలుగో స్థానంలో ఉన్నాడు.**అత్యంత వేగంగా..** బంతులపరంగా అత్యంత వేగంగా 500 వికెట్లు తీసిన బౌలర్లలో అశ్విన్ రెండో స్థానంలో నిలిచాడు. మెక్‌గ్రాత్.. 25,528 బంతుల్లోనే ఈ ఘనత సాధించగా అశ్విన్.. 25,714 బంతుల్లో 500 వికెట్ల క్లబ్‌లో చేరాడు. ఈ క్రమంలో అశ్విన్.. అండర్సన్ (28,150), బ్రాడ్ (28,430), వాల్ష్ (28,833) ల రికార్డులను అధిగమించాడు. టెస్టులపరంగా చూసినా అశ్విన్.. మురళీధరన్ తర్వాత రెండో స్థానంలో ఉన్నాడు. మురళీధరన్.. 87 టెస్టులలో ఈ ఘనతను అందుకోగా అశ్విన్.. 98వ టెస్టులో సాధించాడు. కుంబ్లే (105), షేన్ వార్నర్ (108), గ్లెన్ మెక్‌గ్రాత్ (110)లు తర్వాతి స్థానాల్లో నిలిచారు.

## ఐదొందల క్లబ్‌లో అశ్విన్.. దిగ్గజాలను దాటేసిన స్పిన్ మాంత్రికుడు

భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మరో ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్‌లో అతడు 500 వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజ్‌కోట్ టెస్టులో ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలేను ఔట్ చేసిన అశ్విన్.. 500వ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, ఈ ఫీట్ సాధించిన తొమ్మిదో బౌలర్‌గా యష్ రికార్డు సృష్టించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 89 పరుగుల వద్ద అశ్విన్ బౌలిం గ్‌లో లెగ్ స్టంప్స్ వైపు పడిన బంతిని క్రాలే(15) స్వీప్ షాట్ ఆడాడు. ఫైన్ లెగ్‌లో ఉన్న రజత్ పాటిదార్ వెనక్కి పరుగెత్తి మరీ అద్భుత క్యాచ్ పట్టాడు. దాంతో, అశ్విన్ ఖాతాలో 500వ వికెట్ చేరింది. భారత దిగ్గజం అనిల్ తర్వాత ఈ ఘనతకు చేరువైన రెండో భారత బౌలర్‌గా అశ్విన్ రికార్డు నెలకొల్పాడు. అంతేకాదు తక్కువ బంతుల్లోనే 500 వికెట్లు పడగొట్టిన రెండో బౌలర్‌గా ఈ స్పిన్ మాంత్రికుడు చరిత్ర సృష్టించాడు.



## ఇంగ్లండ్ ఇప్పుడు బజ్‌బాల్ అంటోంది.. కానీ 1902లోనే అంతకుమించి ఆడిన ఇంగ్లీష్ ఓపెనర్



బజ్‌బాల్.. టెస్టు క్రికెట్‌లో ఇంగ్లండ్ ఆడుతున్న ఆటతీరుకు వాళ్లు పెట్టుకున్న పేరు. ఇదేదో రాకెట్ సైన్స్ కాదు. సంప్రదాయక టెస్టు క్రికెట్ ఆడే విధానాన్ని మార్చడం. అంతే.. బ్యాటింగ్‌కు దిగితే వేగంగా పరుగులు తీయడం.. బౌలింగ్‌కు వస్తే ప్రత్యర్థి జట్టును వీలున్నంత త్వరగా కట్టడి చేసే విధంగా బౌలింగ్, ఫీల్డర్లలో మార్పులు. బౌలింగ్ గురించి పక్కనబెడితే ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు ఎక్కువ పేరొచ్చింది బ్యాటింగ్ విభాగంలోనే.. జో రూట్ వంటి ప్యూర్ టెస్టు క్రికెటర్‌తో కూడా టీ20 రేంజ్‌లో పరుగులు రాబట్టిందంటే అది బజ్‌బాల్ చొరవే. తాజాగా భారత్ పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ ఇదే ఆటతీరుతో ఆతిథ్య జట్టుకు భారీ షాకులిస్తోంది. రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో భారత్‌ను రెండో రోజు లంచ్ తర్వాత 445 పరుగులకు ఆలౌట్ చేసిన ఆ జట్టు.. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చి 20 ఓవర్లలోనే ఏకంగా 5.62 రన్‌రేట్‌తో 120 పరుగులు చేసి దూకుడుగా ఆడుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో భాగంగా గిల్బర్ట్.. వేగంగా సెంచరీ చేశాడు. ఆయన ఈ రికార్డు సృష్టించి 120 ఏండ్లు దాటినా ఆ రికార్డు ఇప్పటికీ చెక్కు చెదరేలేదు. ఇప్పటికీ ఇంగ్లండ్‌లో టెస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన రికార్డు ఆయన పేరుమీదే ఉంది. 2022లో జానీ బెయిర్ స్టో.. గిల్బర్ట్‌కు అత్యంత సమీపం (77 బంతుల్లో సెంచరీ) వచ్చాడు. కానీ ఒక్క బంతి తేడాతో అతడు సెంచరీ మిస్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ (80 బంతుల్లో), బెన్ స్టోక్స్ (85 బంతుల్లో) లు కూడా గిల్బర్ట్ రికార్డును టచ్ చేయలేకపోయారు.

## ఇంగ్లండ్ దంచుడు మంత్రం.. ధీటుగా బదులిస్తున్న స్టోక్స్ సేన

రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో ఇంగ్లండ్ ధీటుగా బదులిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను 445 పరుగులకు ఆలౌట్ చేసిన ఇంగ్లండ్.. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చి దంచుడు మంత్రాన్ని జపిస్తోంది. ఆ జట్టు ఓపెనర్ బెన్ డకెట్ (118 బంతుల్లో 133 నాటౌట్, 21 ఫోర్లు, 2 సిక్సర్లు) 88 బంతుల్లోనే శతకం చేసి ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు ఇరుసులా మారాడు. అతడితో పాటు ఉన్న కొద్దిసేపే అయినా ఒలీ పోప్ (55 బంతుల్లో 39, 5 ఫోర్లు, 1 సిక్సర్) కూడా వేగంగానే ఆడాడు. భారత్ ఆలౌట్ అయ్యాక రెండో రోజు 35 ఓవర్లు ఆడిన ఇంగ్లండ్.. రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఏకంగా 5.91 రన్‌రేట్‌తో 207 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 238 పరుగులు వెనుకబడి ఉంది.భారత్‌ను రెండో సెషన్‌లో ఆలౌట్ చేసిన ఇంగ్లండ్.. మూడో సెషన్‌లో సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హైదరాబాద్, వైజాగ్ టెస్టులలో విఫలమైన డకెట్.. రాజకోట్‌లో మాత్రం రఫ్ఫాడించాడు. బంతిని బాదితే మినిమం ఫోర్ అన్న రేంజ్‌లో అతడి విధ్వంసం సాగింది. డకెట్ ఉతుకుడుకు కుల్‌దీప్ యాదవ్ (6 ఓవర్లలో 42 రన్స్), సిరాజ్ (10 ఓవర్లలో 54 రన్స్), జడేజా (4 ఓవర్లలో 33 రన్స్) భారీగా పరుగులిచ్చుకున్నారు.ఓపెనర్ జాక్ క్రాలే (15)తో కలిసి తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించిన డకెట్.. 39 బంతుల్లోనే అర్థ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. ఆ తర్వాత వేగాన్ని మరింత పెంచాడు. 88 బంతులలోనే అతడి శతకం పూర్తయింది. ఇందులో 19 బౌండరీలు, ఒక సిక్సర్ కూడా ఉండటం గమనార్హం. క్రాలేను అశ్విన్ ఔట్ చేశాడు. టెస్టులలో అశ్విన్‌కు ఇది 500వ వికెట్. క్రాలేతో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించిన డకెట్.. రెండో వికెట్‌కు ఒలీ పోప్‌తో కలిసి 101 పరుగులు జతచేశాడు. వేగంగా ఆడుతున్న ఈ జోడీని సిరాజ్ విడదీశాడు. అతడి బౌలింగ్‌లో పోప్ ఎల్బీగా నిష్క్రమించాడు. మూడో సెషన్‌లో ఇంగ్లండ్ 29 ఓవర్లలోనే 176 పరుగులు రాబట్టడం (6 రన్ రేట్‌తో) విశేషం. మరో మూడు రోజుల ఆట మిగిలున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు ఇంగ్లండ్‌ను ఎంత త్వరగా కట్టడి చేస్తే భారత్‌కు ఈ టెస్టులో పట్టుబిగించే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి.



## బెన్ డకెట్ సెంచరీ.. దంచికొడుతున్న ఇంగ్లండ్



రాజ్‌కోట్ వేదికగా భారత్‌తో జరుగుతున్న మూడో టెస్టులో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ ఆడుతున్న ఇంగ్లండ్ దంచికొడుతోంది. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ 88 బంతుల్లోనే మూడంకెల స్కోరుకు చేరుకున్నాడు. ఈ సిరీస్‌లో తొలిసారి అర్థ సెంచరీ మార్కును దాటిన డకెట్.. రాజ్‌కోట్‌లో శతకాన్ని పూర్తిచేయడం విశేషం. 39 బంతుల్లోనే అర్థ సెంచరీ పూర్తిచేసుకున్న డకెట్.. 88 బంతులలో సెంచరీ సాధించాడు. డకెట్ ఇన్నింగ్స్‌లో 19 బౌండరీలు, ఒక సిక్సర్ ఉన్నాయి. అంటే సిక్సర్, ఫోర్ల రూపంలోనే అతడు 82 పరుగులు రాబట్టడం గమనార్హం. రెండో రోజు మూడో సెషన్‌లో 28 ఓవర్లు ముగిసేటప్పటికీ ఇంగ్లండ్.. ఒక వికెట్ నష్టానికి 163 పరుగులు చేసింది. డకెట్ (108 నాటౌట్) , ఒలీ పోప్ (32 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు.రెండో రోజు భారత్‌ను రెండో సెషన్‌లో 445 పరుగులకు ఆలౌట్ చేసిన ఇంగ్లండ్.. ఆరంభం నుంచి ఎదురుదాడికి దిగింది. జాక్ క్రాలే కాస్త నెమ్మదిగా ఆడినా డకెట్ మాత్రం భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా కుల్‌దీప్ యాదవ్, సిరాజ్‌లను లక్ష్యంగా చేసుకుని అతడు బౌండరీల వర్షం కురిపించాడు.

## ఎన్నిసార్లు చెప్పినా వినరే..! బీసీసీఐ ఆదేశాలను పట్టించుకోని ఇషాన్, శ్రేయస్



జాతీయ జట్టు తరపున ఆడుతున్నా, సెంట్రల్ కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లంతా ఫిట్‌గా ఉండి ఆడగలిగే అవకాశమున్నప్పుడు కచ్చితంగా దేశవాళీ క్రికెట్ (ముఖ్యంగా రంజీలు) ఆడాల్సిందేనని బీసీసీఐ పదే పదే హెచ్చరికలు జారీ చేస్తున్నా పలువురు టీమిండియా క్రికెటర్లు పెడచెవిన పెడుతున్నారు. జాతీయ జట్టులోకి నేరుగా రావడం కుదరదని, ఐపీఎల్‌లో ఆడాలన్నా, లేదా యాక్షన్‌లో పాల్గొనాలన్నా రంజీ క్రికెట్ ఆడటం కీలకమని బీసీసీఐ త్వరలోనే కీలక ఆదేశాలు జారీ చేయనున్న నేపథ్యంలో క్రికెటర్లు మాత్రం తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా టీమిండియాకు ఆడుతూ ప్రస్తుతం జట్టులో లేని ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, దీపక్ చాహర్ వంటి ఆటగాళ్లు రంజీలను మరోసారి రంజీ ట్రోఫీని స్కిప్ చేశారు.

## సర్ఫరాజ్‌పై ఆనంద్ మహీంద్రా ప్రశంసలు.. నౌషద్ ఖాన్‌కు 'థార్' కానుక ఇస్తానన్న వ్యాపారవేత్త

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదుటెస్టుల సిరీస్‌లో భారత్ తలపడుతున్నది. ముంబయి ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ మూడోటెస్ట్ మ్యాచ్‌లో తొలిసారిగా భారత్ తరపున బరిలోకి దిగాడు. ఆడిన తొలి ఇన్నింగ్స్‌లోనే 62 పరుగులు చేసి రాణించాడు. 2013లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సర్ఫరాజ్.. పదేళ్ల తర్వాత టీమిండియాలో చోటుదక్కింది. రాజ్‌కోట్‌లో జరుగుతున్న తొలిటెస్టులో రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాలు సెంచరీలతో కదం తొక్కినా.. సర్ఫరాజ్ అర్ధ సెంచరీతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు సర్ఫరాజ్‌ను ప్రశంసిస్తున్నారు.ఈ జాబితాలో ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సైతం చేరారు. సర్ఫరాజ్ తండ్రికి థార్ కారును బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) పోస్టులో సర్ఫరాజ్‌ను మహీంద్రా ప్రశంసిస్తూనే తన సందేశాన్ని చెప్పారు. 'ధైర్యం కోల్పోవద్దు. శ్రమ, ధైర్యం, సహనం. పిల్లల్లో స్ఫూర్తి నింపేందుకు తండ్రికి ఇంతకంటే మంచి గుణం ఏముంటుంది. స్ఫూర్తిదాయకమైన తండ్రిగా నౌషాద్ ఖాన్ 'థార్' కానుకగా స్వీకరిస్తే అదే నాకు నాకు ఆనందం.. దక్కిన గౌరవం' అని ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు.రాజ్‌కోట్ టెస్టు తొలి ఇన్సింగ్స్‌లో రోహిత్ శర్మ అవుట్ అయిన తర్వాత సర్ఫరాజ్ బ్యాటింగ్‌కు వచ్చాడు.



## ఫోర్బ్స్ జాబితాలో రష్మిక.. విజయ్ దేవరకొండ ఫుల్ హ్యాపీ అట..!




తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్న కన్నడ సోయగం రష్మిక మందన్న కు అరుదైన గౌరవం దక్కిన విషయం తెలిసిందే. ఫోర్బ్స్ ఇండియా మ్యాగజైన్ ‘30 అండర్ 30’ అత్యంత ప్రభావశీల వ్యక్తుల జాబితాలో స్థానం దక్కించుకుంది. ఇందులో వివిధ రంగాల్లో విశేషంగా రాణిస్తున్న 30 ఏళ్లలోపున్న ప్రతిభావంతుల్ని తీసుకోగా.. వినోద రంగం నుంచి రష్మిక అగ్ర స్థానాన్ని దక్కించుకుంది. దీంతో రష్మికకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెపై అభిమానులు, నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. రష్మికకు ఇంతటి గుర్తింపు దక్కడంపై టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ తాజాగా స్పందించారు.ఫోర్బ్స్ ఇండియా మ్యాగజైన్ కవర్ పేజీపై రష్మిక ఉన్న పిక్‌ను ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేస్తూ.. ‘నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది.

## ‘ఓజీ’తో సుజీత్.. గూస్‌బంప్స్ తెప్పిస్తున్న దర్శకుడి ప్రొఫైల్ పిక్




టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ ఓజీ. రన్ రాజా రన్, సాహో చిత్రాల ఫేం సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రియాంకా మోహన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఇక ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ మూవీ దర్శకుడు సుజీత్ ఒక క్రేజీ పోస్ట్ పెట్టాడు.సుజీత్ తన ఇన్‌స్టాగ్రామ్ డీపీ మారుస్తూ.. ఒక సాలిడ్ ఫొటో పెట్టాడు. ఇందులో సుజీత్‌పై ఓజీ (పవన్ కళ్యాణ్) చేతులు వేసినట్లు ఫొటో ఉంది. దీంతో ఈ ఫొటోను మెగా ఫ్యాన్స్ తెగ షేర్ చేస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు అందిస్తున్నారు.

## పూరీ ‘డబుల్ ఇస్మార్ట్’ వాయిదా.. కొత్త రిలీజ్ డేట్ అదేనా?



టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, రామ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం ‘డబుల్ ఇస్మార్ట్’. బ్లాక్ బస్టర్ మూవీ ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇవ్వగా ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే తాజాగా ఈ సినిమా విడుదల తేదీపై ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాను మొదట మార్చి 08న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీ వాయిదా పడినట్లు తెలుస్తుంది. షూటింగ్ ఆలస్యం అవ్వడం అనుకున్న టైమ్‌కి పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ సినిమాను జూన్ 14న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకు మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు.

## ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. ‘దేవర’ కొత్త రిలీజ్ డేట్ వచ్చేసింది.!




టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం ‘దేవర’. ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.ఇక ఈ సినిమాను మొదట ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. అయితే సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో షూటింగ్ ఆలస్యం అయ్యి రిలీజ్ డేట్ వాయిదా పడింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్‌ను ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఈ సినిమాను 2024 అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. దీనితో పాటు కొత్త ఎన్టీఆర్ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న ‘రాధా మాధవం’.. రిలీజ్ ఎప్పుడంటే.?




టాలీవుడ్ యువనటులు వినాయక్ దేశాయ్, అపర్ణా దేశాయ్ జంటగా రూపుదిద్దుకొంటున్న ప్రేమకథా చిత్రం ‘రాధామాధవం’. ఈ సినిమాకు దాసరి ఇస్సా దర్శకత్వం వహిస్తుండగా.. గోనాల్ వెంకటేశ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా మార్చి 01న విడుదల కానుండగా ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. చక్కని సందేశాత్మక చిత్రమని సినిమా మీద ప్రశంసలు కురిపించారు. మార్చి 1న ఈ మూవీ భారీ ఎత్తున విడుదల కానుంది.జయ ప్రకాష్, ప్రియ, నవీన్, రవి శివతేజ, సుమన్, రాచర్ల లాస్య, ధనుష్ ఆచార్య, రాచర్ల మహేష్, శ్రీకాంత్ పర్కాల, సతీష్ కొల్లిపల్లి, శ్రీను, అడెపు మణిదీప్, చిరంజీవి, కామనగరి జ్యోతి, సురభి శ్యామల తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు గోనాల్ వెంకటేష్ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు

## ఆ సినిమాకు రూ.200 కోట్లు తీసుకుంటున్న విజయ్.. నిజమా పుకారా?



కోలీవుడ్ స్టార్ హీరో ఇళయ దళపతి విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రీసెంట్‌గా ‘తమిళ వెట్రి కళగం’ అంటూ పార్టీ పేరు కూడా అనౌన్స్ చేశాడు. అయితే ఈ పార్టీ 2024 ఎన్నికలలో పోటీ చేయబోవడం లేదని అలాగే ఏ పార్టీకి మద్దతు ఇవ్వట్లే దని విజయ్ తెలిపాడు. జనరల్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇక తన చివరి సినిమా కూడా దళపతి 69 అని చెప్పాడు. ఆ తర్వాత పూర్తిగా రాజకీయాలపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పి ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ ఇచ్చాడు. అయితే అలా అనౌన్స్ చేశాడో లేదో విజయ్ తర్వాత ఆ ప్లేస్‌ను ఎవరు భర్తీ చేస్తారంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు. మరోవైపు విజయ్ సినిమాలు మానేయడం తమిళ సినిమా బిజినెస్‌కు బాగా దెబ్బప డుతుందని.. ఆయన ఫ్లాప్ సినిమాలు సైతం ఇక్కడ మంచి బిజినెస్‌ను చేస్తాయని మాట్లాడుకుంటున్నారు.


**ఇది కూడా చదవండి : పిల్స్ వేసుకుని శోభనంలో పాల్గొన్న భర్త.. అస్వస్థతకు గురయి ప్రాణాలు కోల్పోయిన భార్య**


ఇదిలావుండగా విజయ్ చివరి సినిమా దళపతి 69పై అందరిలోనూ క్యూరియాసిటీ ఏర్పడింది. మరీ ముఖ్యంగా టాలీవుడ్ ఆడియెన్స్ కూడా మాట్లాడుకుంటున్నారు. ఎందుకుంటే విజయ్ లాస్ట్ సినిమాను ప్రొడ్యూస్ చేస్తుంది మన తెలుగు నిర్మాత డి.వి.వి దానయ్య. ఈ సినిమాను పొలిటికల్ నేపథ్యంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడట విజయ్. ఓ వైపు ఈ సినిమాకు వెట్రిమారన్ దర్శకత్వం వహించబోతున్నాడనే టాక్ కూడా బాగా వినిపిస్తుంది.ఈ వార్తలో వాస్తవం ఎంతుందో తెలియదు కానీ ఒకవేళ అంత మొత్తంలో రెమ్యునరేషన్ తీసుకుంటే మాత్రం ఇండియన్ సినిమా చరిత్రలో తొలిసారి రూ.200 కోట్లు రెమ్యునరేషన్ తీసుకున్న హీరోగా విజయ్ నిలుస్తాడు. ప్రస్తుతం విజయ్ వెంకట్ ప్రభు దర్శకత్వంలో ‘గోట్’ సినిమా చేస్తున్నాడు. ఇది పూర్తి కాగానే.. దానయ్య సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. కాగా దీనిపై మరిన్ని వివరాలు తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## మళ్ళీ తన ట్రాక్ లోకి వచ్చిన అల్లరోడు.. ‘ఆ ఒక్కటీ అడక్కు’ గ్లింప్స్ రిలీజ్




‘ఆ ఒక్కటీ అడక్కు’ నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ హీరోగా వచ్చిన ఈ చిత్రం ఎంతపెద్ద బ్లాక్ బస్టర్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 1992లో ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెటైరికల్ కామెడీగా మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పుడు ఇదే టైటిల్‌తో మరో సినిమా రాబోతుంది. ఈవీవీ తనయుడు, టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం ‘ఆ ఒక్కటీ అడక్కు’. ఈ సినిమాకు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా.. ఫరియా అబ్దుల్లా కథనాయికగా నటిస్తుంది.ఈ మూవీ నుంచి మేకర్స్ తాజాగా టైటిల్ గ్లింప్స్ విడుదల చేశారు. ”పెద్దోడా బయట వాళ్లందరికీ ఏం చెబుతావురా అంటూ వీడియో మొదలైంది.. ‘గణ పెళ్ళెప్పుడు’, ‘గణ కళ్యాణం ఎప్పో’, ‘గణ షాదీ కబ్ కరోగి’ అంటూ పాన్ ఇండియా డైలాగ్స్‌తో ఈ గ్లింప్స్ సాగింది. ఇక గ్లింప్స్ చూస్తే.. ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక అల్లరి నరేష్ మళ్లీ తన పాత ఫార్ములాతో హిట్ కొట్టేలా ఉన్నట్లు కనిపిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వెన్నెల కిషోర్, జామీ లివర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రచయిత - అబ్బూరి రవి, ఎడిటర్ - చోటా కె ప్రసాద్, డోప్ - సూర్య, సంగీత దర్శకుడు - గోపీ సుందర్, ఆర్ట్ డైరెక్టర్ - జె కె మూర్తి, సహ నిర్మాత - భరత్ లక్ష్మీపతి, దర్శకుడు- మల్లి అంకం.

## ‘రాజధాని ఫైల్స్’ సినిమా విడుదలకు ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్

రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో పలు థియేటర్‌లలో ఈ సినిమా ప్రస్తుతం విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. రాజధాని ఫైల్స్ సినిమా ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నదని ఈ సినిమా విడుదలను ఆపేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు శుక్రవారం వరకు సినిమా ప్రదర్శనను నిలిపివేయాలని ఆదేశించింది. అయితే నేడు విచారణ జరిపిన కోర్టు సెన్సార్ బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన ధ్రువపత్రాలను పరిశీలించింది. అనంతరం ఈ సినిమాపై కొనసాగించేందుకు నిరాకరించింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్లు జారీ చేశారని స్పష్టం చేసింది. అలాగే చిత్రం విడుదలకు అంగీకారం తెలిపింది.





## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
6 9 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616
email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written